


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డేస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 18, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# డీలిమిటేషన్‌కు అంతా రెడీ

## నియోజకవర్గాల పునర్విభజనకు లైన్‌క్లియర్

- రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత
- తొలుత జనగణన.. కులగణన..
- అనంతరం శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియ
- ఏపీకి అదనంగా 50.. తెలంగాణకు అదనంగా 15
- రాష్ట్ర విభజన తర్వాత ఇదే తొలిసారి
- ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:
- జన గణనతో ముడిపెట్టిన కేంద్రం




ఎడిటర్ డా॥అనిల్ కుమార్

దేశంలో జన గణన చేపట్టడానికి అనుమతిస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ సోమవారం జారీ అయ్యింది. వచ్చే ఏడాది నాటికి జన గణన, కులగణన పూర్తి కానుంది. కొత్త జనాభా లెక్కల ఆధారంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు.. శాసనసభ స్థానాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం చేపట్టనుంది. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టనున్నట్లు సమాచారం.




### రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర విభజన జరిగిన 11 ఏళ్ల తర్వాత రెండు రాష్ట్రాల శాసన సభల్లో స్థానాల పెంపునకు లైన్ క్లియర్ కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విభజిస్తూ 2014, మార్చి 1న ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014ను కేంద్రం జారీ చేసింది. దీంతో 2014, జూన్ 2న తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 170వ అధికరణలోని సెక్షన్-15 ప్రకారం శాసనసభ స్థానాలను




## 33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- మరో మూడు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ కావ్య

అక్షర విజేత, భూపాలపల్లి :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇవాళ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. జిల్లాలోని కొత్తపల్లి గోరి మండలం చెన్నాపూర్ లో ఏర్పాటు చేసిన 33/11కెవి సబ్ స్టేషను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావుతో కలిసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే..

- లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకుంటాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జులై 17వ తేదీన రైల్‌రోకో



## ఎయిర్‌పోర్టుల మూసివేత.. చిక్కుకుపోయిన వేలాదిమంది



## బనకచర్ల ప్రాజెక్టు రేపు తెలంగాణ పార్లమెంటు సభ్యుల సమావేశం





# భద్రతలేని బాసర తీరం

- ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమే
- పుణ్యస్నానాలకొచ్చి చనిపోతున్న భక్తులు
- రెండు రోజుల కిందట అయిదుగురు యువకులు మృతి
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో పిటీషన్
- మృతుడి కుటుంబానికి పది లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్

## అయిదేండ్లలో 51 మంది మృతి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర గోదావరి నదిలో పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు భద్రత కరువైంది. ఆలయానికి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా.. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే చోట భద్రతా చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఐదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యానికి 51 మంది బలయ్యారు. సాధారణంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తొలుత గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తుంటారు. అయితే స్నాన ఘాట్‌ల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. అలాగే ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. కొందరు నది మధ్యలో ఉన్న ఇసుకమేటల వరకూ పడవలో వెళ్లి అక్కడ స్నానాలు చేస్తున్నారు. అక్షర విజేత,బాసర



# చీరలకు ఆర్డర్

## సిరిసిల్ల నేతన్నలు చేతినిండా పని

- ఇందిరా మహిళాశక్తి చీరల ఆర్డర్
- గడువులోగా మొదటి చీర ఇవ్వాలి
- రెండో చీర ఆర్డర్‌కు సిద్ధం కావాలి
- దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్
- బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం
- 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

అక్షర విజేత, హైదరాబాద్:

సిరిసిల్ల చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి సిరిసిల్ల చేనేత పరిశ్రమకు అప్పగించినట్లు తెలిపారు. దీంతో చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తున్నామని చెప్పారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు చెందిన

# డీలిమిటేషన్‌కు అంతా రెడీ

ఆంధ్రప్రదేశ్‌లో 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 134కు పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని విభజన చట్టం-2014లో సెక్షన్-26(1) ద్వారా ఎన్నికల సంఘానికి కేంద్రం నిర్దేశించింది. విభజన చట్టం ప్రకారం 2019 నాటికే రెండు రాష్ట్రాల్లో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ఎన్నికల సంఘం, కేంద్రం పూర్తి చేస్తాయని రాజకీయపార్టీలు ఆశిస్తూ వచ్చాయి. కానీ.. ఆ ఆశలు అడియాసలయ్యాయి.

**జన గణనతో ముడిపెట్టిన కేంద్రం**

జమ్మూ కశ్మీర్‌లో శాసనసభ స్థానాల పునర్విభజనకు 2022, మే 5న కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోనూ శాసనసభ స్థానాలను పెంచేలా కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో కె.పురుషోత్తం రెడ్డి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంపై కేంద్రం అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు కోరింది. దేశంలో జన గణన ప్రక్రియ 2026లో పూర్తవుతుందని.. ఆ తర్వాతే విభజన చట్టంలో సెక్షన్-26(1) ప్రకారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పెంపునకు నియోజకవర్గాల




పునర్విభజన చేపడతామని స్పష్టం చేస్తూ అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ సుప్రీంకోర్టుకు స్పష్టం చేశారు. ఈ పిటిషన్‌పై తీర్పును ఏప్రిల్ 30న సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం రిజర్వు చేసింది.

**ప్రజల సౌకర్యం.. పాలన సౌలభ్యమే ప్రాతిపదికగా:**

జన గణన ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న అంశం ఏపీ విభజన చట్టంలో ఎక్కడా లేదు. ప్రజల సౌకర్యం, పాలన సౌలభ్యం, భౌగోళికంగా సమస్యలు తలెత్తకుండా శాసనసభ స్థానాలను పెంచుతూ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని మాత్రమే ఎన్నికల సంఘానికి విభజన చట్టం నిర్దేశించింది. కానీ.. కేంద్రం జన గణనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో శాసనసభ స్థానాల పునర్విభజనను ముడిపెట్టడం గమనార్హం. వాస్తవానికి జన గణన 2020లో ప్రారంభమై 2021 నాటికి పూర్తి కావాలి. కానీ.. 2020 ఫిబ్రవరి నుంచి 2022 వరకూ కరోనా మహమ్మారి మూడు విడతలుగా దేశ వ్యాప్తంగా ప్రబలింది. దీంతో జన గణనను అప్పట్లో కేంద్రం వాయిదా వేసింది. అంతలోనే 2024 సార్వత్రిక ఎన్నికలు ముంచుకు రావడంతో ఆ అంశం మరుగున పడింది.

# 33/11కేవీ సబ్ స్టేషన్ ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం..**

పర్యటనలో భాగంగా జయశంకర్ జిల్లాకు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుకు చెన్నాపూర్ గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అధికారులు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

**2వేల వాహనాలతో భారీ బైక్ ర్యాలీ..**

చెన్నాపూర్ సబ్ స్టేషన్ ప్రారంభం అనంతరం డిప్యూటీ సీఎం రోడ్డు మార్గం ద్వారా భూపాలపల్లికి బయలుదేరారు. భూపాలపల్లి మండలం మోరాంచపల్లికి చేరుకోగానే కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. సుమారు 2వేల ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీతో భూపాలపల్లి మంజూర్ నగర్ సభా స్థలానికి చేరుకున్నారు.

**మూడు సబ్ స్టేషన్లకు శంకుస్థాపన**

రూ.2కోట్ల వ్యయంతో భూపాలపల్లి మండలం మంజూర్ నగర్, చిట్యాల మండలం నవాబుపేట, గణపురం మండలం ధర్మారావుపేటలో నిర్మించే మూడు సబ్ స్టేషన్ లకు మంజూర్ నగర్ వద్ద డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చైర్మన్ కర్నాటి వరుణ్ రెడ్డి (%ఖుతీఅఫ్ఱ ఋతీబఅ =వ౩౩౪%), సింగరేణి అధికారులు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, జిల్లా నాయకులు, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, దేవన్, దాట్ల శ్రీను, తోట సంతోష్, తోట రంజిత్, చరణ్, చుంచు మహేష్, కాంగ్రెస్, ఐఎన్టీ యూసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రతలేని బాసర తీరం

ఇక్కడ సుమారు ముప్పయి వరకు పడవలు ఉన్నాయి. ఇసుక మేటల వరకూ తీసుకెళ్లి అక్కడ వదిలి పడవ నిర్వహకులు వచ్చేస్తున్నారు. ఆ ఇసుక మేటల వద్ద స్నానాలు చేసే వారికి నీటి లోతు తెలియక ప్రమాదాలకు గురై గల్లంతు అవుతున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని చింతల్ బరి, దిల్‌షుక్‌నగర్‌కు చెందిన ఐదుగురు గోదావరి నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. గత వారం పుణ్యస్నానాలు చేయడానికి వచ్చి ఇద్దరు మృతి చెందారు.

**ఐదేళ్లలో 51 మంది బలి**

గోదావరి నదిలో ఐదేళ్లలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 2021లో పది మంది 2022లో 12 మంది, 2023లో 11 మంది, 2024లో పది మంది 2025 లో ఆరు నెలలకు ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఇదీ నిర్లక్ష్యం**

స్నానాల ఘాట్ వద్ద ఎటువంటి సూచిక బోర్డులు లేవని, గజ ఈతగాళ్ల జాడే లేదని, లైవ్ జాకెట్లు మచ్చుకైనా కనిపించలేదని, అధికారులు, సిబ్బంది భక్తులను పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు భక్తులు ఆరోపించారు. నది




లోపలికి వెళ్లకుండా ఉండేందుకు ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టలేదని, కనీసం కంచె ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకునేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలనిడిమాండ్ చేశారు.

**ఇష్టానుసారంగా బోటింగ్ నిర్వహణ**

బాసర వద్ద గోదావరి నదిలో బోటింగ్ నిర్వహణ ఉంది. నాటు పడవలతో బోటింగ్ నిర్వహిస్తుంటారు. ఎక్కడ నిబంధనలు పాటించడం లేదు. సుమారు ముప్పయికి పైగా పడవలు ఉన్నాయి. గోదావరి నది మధ్యలో ఉన్న ఇసుక మేటల వద్దకు పడవలో కొందరు భక్తులు వెళ్లి అక్కడ స్నానాలు చేసి వస్తుంటారు. అయితే ఇసుక దిబ్బల వద్ద కూడా హెచ్చరికా బోర్డులు లేవు. గజ ఈతగాళ్లు కూడా లేరు. అలాగే పడవ నిర్వహకులు కూడా భక్తులను ఇసుక మేటల వద్ద దించి తిరిగి వచ్చేస్తారు. దీంతో ఇసుక మేటల సమీపంలో స్నానాలు చేసే వారికి గోదావరి లోతు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా బాసర వద్ద గోదావ రిలో పడవల సంచారంపై నిషేధం విధిస్తూ భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నదిలో పడవలను తిప్పరాదని పడవలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

**పర్యవేక్షణ కరువు**

బాసర ఆలయానికి గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ ఈవోను నియమించకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. ఆలయంతో పాటు గోదావరి నది తీరం పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, భద్రత చర్యలపై పర్యవేక్షించే వారు లేకపోవడం తో భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కీసర ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డిని ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

**జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో పిటీషన్**

నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రం సమీపాన గోదావరిలో రెండు రోజుల కిందట ప్రమాదానికి గురై ఐదుగురు మృతి చెందిన సంఘటనపై న్యాయవాది ఇమ్మానేని రామారావు జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్‌ఆర్సీ)లో పిటీషన్ దాఖలు చేశారు. బాసరలో అధికారుల నిర్వహణ లోపం, అడుగడుగునా నిర్లక్ష్యం కారణంగా ఐదు నిండు ప్రాణాలు బలైనట్లు ఆయన తన పిటిషనలో పేర్కొన్నారు. రెండు రోజుల కిందట మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పిటిషన్ స్వీకరించిన కమిషన్ ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే..

**అక్షర విజేత,కామారెడ్డి :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే అడ్డుకుంటామని జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ బిల్లు సాధనకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రేవంత్ ను కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం ఒత్తిడి తెచ్చేందుకు జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. మెదక్ జిల్లాలో కామారెడ్డిలో నేడు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం కవిత మాట్లాడుతూ, . ఇది రాజకీయ వేదిక కాదని .. మానవ హక్కుల వేదిక అని చెప్పారు.బీసీలకు 42 శాతం రిజర్వేష న్‌లు సాధించుకుంటామని తెలంగాణ తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.. విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని కోరారు. ఢిల్లీకి బిల్లు పంపామని తమకు సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అంటున్నారని తెలిపారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు.

# ఎయిర్‌పోర్టుల మూసివేత.. చిక్కుకుపోయిన వేలాదిమంది

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఇజ్రాయెల్ -ఇరాన్ యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో పశ్చిమాసియా దేశాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమాసియాలోని పలు దేశాల్లో గగనతలాలపై ఆంక్షలు విధించారు. ఇజ్రాయెల్ భారీ క్షిపణి దాడులకు పాల్పడుతుండడంతో ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. లెబనాన్, జోర్డాన్, ఇరాక్‌లోనూ విమానాల రాకపోకలు నిలిచిపోయాయి. పశ్చిమాసియా వ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు మూతపడటంతో (%ూఱతీజూశీతీం ఎశ్రీశీంవ%) వేలాది మంది ప్రయాణికులు అక్కడే చిక్కుకోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 10వేలకు పైగా ప్రయాణికులు ఇరాన్ సహా పశ్చిమాసియాలోని పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయినట్లు ఓ రిటైర్డ్ పైలట్, విమానయాన భద్రతా నిపుణుడు జాన్ కాక్స్ పేర్కొన్నారు.

# చీరలకు ఆర్డర్

## సిరిసిల్ల నేతన్నలు చేతినిండా పని



మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడారు. సిరిసిల్ల చేనేత పరిశ్రమను ఆదుకుంటామన్నారు. అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

**చీరల ఉత్పత్తి పరిశీలన**

ఈ సందర్భంగా వారు చీరల ఉత్పత్తిని పరిశీలించారు. అలాగే కార్మికులైన వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు.

**కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయం**

చేనేత కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయిస్తామని వేముల శ్రీనివాస్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు ఎనిమిది నెలల పాటు ఉపాధి లభిస్తుందని చెప్పారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో రూపాయలు 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారని, ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# బనకచర్ల ప్రాజెక్టు

## రేపు తెలంగాణ పార్లమెంటు సభ్యుల సమావేశం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, హైదరాబాద్:**

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతిఘటించడంతో పాటు కేంద్ర జలసంఘం అనుమతులు ఇవ్వకుండా ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.అందులో భాగంగ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో పార్లమెంటు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమావేశంలో ప్రత్యేక అతిథులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ లను అహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సమావేశానికి అహ్వానించారు. అందుబాటులో ఉన్న లోకసభ సభ్యులు,రాజ్యసభ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు ఈ మేరకు నేడిక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,తాను ఈ నెల 3 న కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ను స్వయంగా కలసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యంతరాలను లేవ నెత్తిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు అందుకు ప్రతిగా స్పందించిన కేంద్రమంత్రి సి.ఆర్ పాటిల్ స్పందిస్తూ తనకు రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు అందలేదని చెబుతూనే అది అందిన మీదట నీటి కేటాయింపులలో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు,ట్రిబ్యునల్ తీర్పులు,అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో పాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నకే సమీక్షిస్తామన్నారు.ఈ నెల 13 న తిరిగి తాను కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లేఖలో గోదావరి-బనకచర్ల లింక్ పథకంపై అభ్యంతరాలను తెలియ పరచడం జరిగిందన్నారు.అంతే గాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను కేంద్ర జల సంఘం నిలువరించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఉటంకించారు. వీటన్నింటినీ సమీక్షించిన మీదట గోదావరి-బనకచర్ల విషయంలో భవిష్యత్ లో అనుసరించాల్సిన వ్యూహం పై బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో లోకసభ, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పటు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు

**మాజీ ఎంపీ నామ**
**బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషి ఫలితమే నూతన నవోదయ విద్యాలయాలు మంజూరు - మాజీ ఎంపీ నామ**

అక్షర విజేత ఖమ్మం:

తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్‌నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని, ఈ ఏడాది జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారన్నారు. వీటితో రాష్ట్రంలో జవహర్ నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కి చేరిందని తెలిపారు. తెలంగాణ నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్‌సభలో బీఆర్ఎస్ తరఫున గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు కావాలని పార్లమెంటు వేదికగా మాట్లాడటమే కాకుండా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ విషయంలో కేంద్రానికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి 21 నవోదయలు అవసరమన్నా, కేవలం 7 మాత్రమే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు దోహద పడతాయన్నారు. గ్రామీణ యువతకు సువర్ణ అవకాశం లాంటి ఈ పాఠశాలలు వారికి నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తాయని నామ అన్నారు. ఈ విద్యా సంస్థలు కేవలం విద్యను అందించడంలోనే కాదు, గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి వేసేలా అవుతుందని, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చేలా చేస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ఈ విద్యాలయాలు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తూ, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక సువర్ణావకాశంగా నిలుస్తుందని నామ పేర్కొన్నారు.



## బడిబాటలో భాగంగా ఘనంగా బాలిక విద్యా విద్యా దినోత్సవం



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం కింద బాలిక విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కాబినెట్ మెంబెర్ కాంగ్రెస్ లీడర్ లయన్ కె.వి.రమేష్ రాజుని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా, గ్రామంలోని బాలికలకు 50 రోజుల పాటు ఉచిత సమ్మర్ క్యాంపు ద్వారా కరాటే శిక్షణను అందించారు. ఈ శిక్షణను కరాటే గ్రాండ్ మాస్టర్ మంకాల అశోక్ నిర్వహించారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు లయన్ కె.వి.రమేష్ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కె.వి.రమేష్ రాజు మాట్లాడుతూ బాలికలకు ఆత్మరక్షణ అవసరాన్ని పురస్కరించుకుని ఇలాంటి శిక్షణల వల్ల వారి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇలాంటి కార్యక్రమాలను లయన్స్ క్లబ్ వారు ప్రోత్సాహించడానికి ముందు ఉంటారు. బాలికల రక్షణకు ఉద్దేశించి ఉచితంగా 20 నాన్ చాక్స 10 కర్ర దండలను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కె.వి.రమేష్ రాజుని, మంఖాల అశోక్ ని ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 22న జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశంను జయప్రదం చేయండి

**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్.**






అక్షర విజేత ఖమ్మం:

ఈనెల 22 ఆదివారం నాడు ఖమ్మం జిల్లా గొర్రెల పెంపకం దారుల సమావేశం ఖమ్మం బైపాస్ రోడ్ రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో కురుమ యాదవుల సమస్యలపై భవిష్యత్తు ప్రణాళికను అనుసరించి సన్నాహక సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లాలోని సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు, యాదవ కురుమ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, ప్రముఖ సామాజికవేత్త లిక్కి కృష్ణారావు, గొర్రెల పెంపకం దారుల జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా మహిళా నాయకురాలు కనక బండి విజయలక్ష్మి ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో పిలుపునిచ్చారు.

ఈనెల 22 న ఖమ్మం బైపాస్ రోడ్ లోని రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగే గొర్రెల పెంపకం దారుల సమావేశము యొక్క కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఆవిష్కరణ అనంతరం మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు వక్తలు మాట్లాడుతూ

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కురుమ యాదవులు కీలక పాత్ర వహించారని, అయినా రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదని

తెలంగాణలో బీసీలలో అధిక శాతం ఉన్న యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకుండా కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకుంటున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, కురుమ యాదవులకు ప్రాధాన్యత కల్పించేవారని, అంతేకాకుండా కురుమ యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం పాడివృత్తిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని, రాష్ట్రస్థాయి జిల్లా స్థాయిలో నామినేటెడ్ పోస్టులు కల్పించాలని, యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, కార్పొరేషన్ పరిధిలోని కురుమ యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, నసీడీసీ, ఎస్ ఆర్ డి పి స్కీములను పునరుద్ధరించి రుణం పెంచాలని, తదితర డిమాండ్లతో భవిష్యత్తులో ప్రభుత్వాలను అడిగే క్రమంలో భవిష్యత్ ప్రణాళికను అనుసరించి జరిగే సమావేశం లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ మాజీ డైరెక్టర్లు మల్లె బోయిన శ్రీనివాస్, గూదే భద్రయ్య, జొన్న బోయిన పాపయ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ మారుతి ఎట్టయ్య, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, సంఘాల అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, మల్లె బోయిన ఉపేందర్ బట్ట కోటేశ్వరరావు, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్ తెల్లబోయిన రమణ, తోడేటి లింగరాజు వాకదాని కోటేశ్వరరావు కాలువ నరసింహారావు, పెద్ది బోయిన నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## బఫర్ జోన్‌లో అక్రమ భారీ షెడ్డు నిర్మాణం

**గతంలో హైడ్రా బఫర్ జోన్ అంటూ మార్కింగ్**




అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ పరిధి మూసి పరివాహక ప్రాంతంలో అనుమతులను తుంగలో తొక్కుతూ,బఫర్ జోన్ ప్రాంతంలో భారీ షెడ్డు నిర్మాణం

జరుగుతుంది.ఈ షెడ్డుకు రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ నుండి అనుమతులు తప్పని సరి.అయితే అనుమతులను తీసుకోకుండానే సదరు వ్యక్తి భారీ షెడ్డు నిర్మాణనికి తేర లేపడం జరిగిందని స్థానికులు అంటున్నారు.ఈ ప్రాంతం బఫర్ జోన్ లోకి వస్తుందని, గతంలో హైడ్రా పలు చోట్ల మార్కింగ్ కూడ చేసి, నోటీసులను సైతం అందజేసిందని స్థానికులు గుర్తు చేసారు.ఇప్పటికైనా ఈ అక్రమ షెడ్డు పై తక్షణమే చర్యలు తీసుకుని నెలమట్టం చేయాలనీ స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం



అక్షర విజేత రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ పట్టణంలోని బి జోన్ సెంటర్లో శ్రీ లక్ష్మి గణేష్ మండలి మండపం వద్ద ఉచిత కంటి పరీక్షల శిభిరం నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల గోల్డెన్ జూబ్లీ లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణాపూర్ వారు సంయుక్తంగా మంగళవారం నాడు ఉదయం 09:30 గంటల నుండి ఉచిత వైద్య శిభిరం, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది .వైద్య శిభిరంలో 150 మందికి పరీక్ష నిర్వహించి 35 మందిని ఆపరేషన్ నిమిత్తం తేది 30-06-2025 సోమవారం నాడు మంచిర్యాల నుండి రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించబడును.ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత భోజనము వసతి కలదు.ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కె సుగుణాకర్ రెడ్డి. 320జి.జిల్లా విజన్ సెక్రటరీ

లయన్ మోదుంపురం వెంకటేశ్వర్ డిసి - అయిస్ క్యాంప్స్.లయన్ లత లయన్ రాజేష్ ఖన్నా గాజుల అధ్యక్షుడు. ఎల్సి లయన్ శ్రీనివాస్ రెడ్డి పాకాల కార్యదర్శి. ఎల్సి లయన్ ఆడెపు లక్ష్మణ్ కోశాధికారి ఎల్సిప్రోగ్రాం ఛైర్పర్సన్ లయన్ ఎస్. కిష్టయ్య. లయన్ మంద వేణుగోపాల్.లయన్ ఆడెపు తిరుపతి.లయన్ కంభగోని సుదర్శన్ గౌడ్. లయన్ ఎన్ .సత్యనారాయణ.లయన్ వేముల వెంకటేశం.లయన్ ఎముల దేవేందర్ రెడ్డి. లయన్ వనం సత్యనారాయణ.లయన్ పి రాజు. లయన్ గోక శ్రీనివాస్. లయన్స్ క్లబ్ ఆఫ్ రామకృష్ణాపూర్. వారు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దు**
**విద్యార్థి దిశ చాలా కీలకం సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి వెళ్తారు**
**సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి**

అక్షర విజేత గజ్వేల్ :

జిల్లా పరిషత్ హై స్కూల్ మర్కుక్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి గుడ్ టచ్ బాడ్ టచ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి మర్కుక్ ఏఎస్ఐ రవీందర్, గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి అవగాహన కల్పించారు.ఏఎస్ఐ రవీందర్ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా మంగళవారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. పెద్దలను గురువులను గౌరవించాలని సూచించారు. ఇష్టపడి చదివే వారు తప్పకుండా ప్రయోజకులు అవుతారని జీవితంలో మంచిగా స్థిరపడతారని తెలిపారు. తాత్కాలిక ఆనందం గురించి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. క్లాస్ రూమ్ లలో అందరితో కలిసి ఉండాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే సంబంధిత క్లాస్ టీచర్కు లేదా హెడ్మాస్టర్ కు తెలియపరచాలి. లేకపోతే పోలీసులకు షీటీమ్స్ ను కానీ సంప్రదించాలని లేదంటే డయల్ 100 సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, మర్కూక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య కానిస్టేబుల్ శ్రీకాంత్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల పిఆర్ టీయు అధ్యక్షులు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.





# లైంగిక వేధింపులు తట్టుకోలేక తండ్రిని చంపిన కూతురు.

ధర్మారం హత్య కేసు వివరాలు వెల్లడించిన పోలీసులు.



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

తన లైంగిక వాంఛ తీర్చాలంటూ కన్న కూతుర్ని వేధించడంతో ఆగ్రహించిన కూతురు తండ్రిని హత్య చేసింది. నవీపేట్ మండలం ధర్మారం గ్రామంలో సోమవారం మధ్యాహ్నం జరిగిన హత్య కేసు వివరాలను పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ శ్రీనివాస్ హత్యకు సంబంధించిన వివరాలను తెలిపారు. ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు నరసయ్య తన చిన్న కూతురు వర్షిని ఇంట్లో ఒంటరిగా ఉండడంతో తన లైంగిక వాంఛ తీర్చాలని పట్టుబట్టాడు. అందుకు కూతురు నిరాకరించడంతో బలవంతం చేయగా, సహనం కోల్పోయిన కూతురు రోకలి బండతో తలపై మోది చంపేసింది. గతంలోనూ మృతుడు నరసయ్య అనే వ్యక్తి తన పెద్ద కూతురు గంగమణి పైన పలుమార్లు అత్యాచారానికి ప్రయత్నించినట్లు తెలిపారు. పెద్దకూతురు భర్త పది సంవత్సరాల క్రితం చనిపోవడంతో తండ్రి అఘాయిత్యానికి ప్రయత్నించడ%శీ%తో ఆమె నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తన తల్లితో కలిసి అద్దె ఇంట్లో ఉంటున్నారు. తండ్రి లైంగిక వేధింపులు భరించలేకనే పెద్ద కూతురు గంగామణి రెండవ వివాహం చేసుకొని బయటకు వెళ్లిపోయింది. చిన్న కూతురు సైతం వివాహం చేసుకోగా కొత్తపేటలో ఉంటున్నారు. సోమవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చిన చిన్న కూతురు పట్ల తప్ప తాగిన మైకంలో నరసయ్య అత్యాచారానికి యత్నించగా ఈ హత్య సంఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు తండ్రిని చంపిన తనయురాలు వర్షినిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రవిపేట ఎస్సై వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీలో వివిధ కాలనీలలో పర్యటించిన ఈటెల రాజేందర్



అక్షర విజేత,కీసర:

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బిఎంఆర్ కాలనీలో బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరియు నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, అన్నంరాజు సురేష్, నక్కకిషోర్, నాయకులు తదితరులు పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా నగరంలోని మీద వివిధ సమస్యల గురించి వివరించి వాటిని త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది.

# ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం

ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను పంపిణీ చేసినఎమ్మెల్యే గడ్డం వినోద్

అక్షర విజేత బెల్లంపల్లి

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం బెల్లంపల్లి పట్టణంలోని 13 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేసాం ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు పట్టాలు వారి కలలను సహకారం చేస్తున్నాయి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతో కృషి చేస్తుందని అన్నారు ఇందులో ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారుల ఖాతలలో జమ చేయనున్నట్లు తెలిపారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను గ్రామస్తులను వెంటబెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ , రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలి



యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్

అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాలలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ కి యంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,యంసిపిఐ (యు) జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల, యువకుల పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం1993 సంవత్సరంలో బెల్లంపల్లి కేంద్రంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేసిందని, బెల్లంపల్లి సింగరేణి ప్రాంతం కావున ఈ కళాశాలలో మైనింగ్,ఎలక్ట్రికల్ మరియు ఇతర కోర్సులను అందుబాటులో ఉంచిందని, ప్రతి సంవత్సరం వందలాదిమంది విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసిస్తున్నారని, ఉత్తీర్ణులవుతున్నారని, ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేయాలని ఇక్కడి ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారని, రాజకీయ నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేస్తామని కల్లబొల్లి మాటలు ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని,నాటినుండి నేటి వరకు పాలిటెక్నిక్ కళాశాలగానే మిగిలిందని ,ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా చొరవ తీసుకొని అప్గ్రేడ్ చేయించలేదని, దీనివల్ల విద్యార్థులు కరీంనగర్,వరంగల్,హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్తోమత లేక సాంకేతికవిద్యకు(ఇంజనీరింగ్) దూరమవుతున్నారని,గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం తొమ్మిది కళాశాలలను ఇంజనీర్ కళాశాలలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని, అందులో బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల పేరు లేకపోవడం చాలా బాధాకరమని, ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్గ్రేడ్ చేసి విద్యార్థుల ఉన్నత విద్యకు తోడ్పాటును అందిస్తూ, వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ శాఖ ఏ.ఈ అనుమతి లేకుండా చేతి పంపు కోసి వేత

అంతా నా ఇష్టం అంటూ కోసివేతకు
అనుమతి ఇచ్చిన అధికార పార్టీమండల నాయకుడు
మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసే పైపులకు
చిన్న చిన్న మరమ్మతులు, అంతరాయం వచ్చినప్పుడు
మేము ఎక్కడికి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాలని ప్రశ్నిస్తున్న దళితులు



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రంలోని దళిత కాలనీలకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కింద సిసి రోడ్లు మంజూరు కాగా నిర్ణీత ప్రాంతాలలో సిసి రోడ్లు పోయడం జరుగుతుంది, సీసీ రోడ్లు పోయడానికి ట్యాంకర్ ద్వారా రెడీమిక్స్ తరలిస్తున్నారు పోయేటువంటి లారీకి అడ్డుగా లేకున్నా, చేతి పంపు అడ్డుగా ఉందని సదర్ కాంట్రాక్టర్ చరవాణి ద్వారా అధికార పార్టీ మండల నాయకుని కి తెలుపగా సదరు అధికార పార్టీ నాయకుడు చేతి పంపును తొలగించండి అని ఫోన్ లోనే ఆర్డర్ పాస్ చేయగా, ఆర్డర్ వచ్చిందే తడువుగా వెంటనే చేతి పంపును కటింగ్ చేయడం జరిగింది. మాకాలనీవాసుల యొక్క అభిప్రాయాలు తెలుసుకోకుండానే చేతి పంపును కటింగ్ చేయడం ఏమిటని, మిషన్ భగీరథ పైప్ లైన్లు మరమ్మతులు జరుగుతున్నప్పుడు మూడు నాలుగు రోజులు కాలనీకి నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నామని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఏర్పడినప్పుడు నీళ్లు ఎక్కడి నుండి తెచ్చుకోవాలని, చేతిపంపు ఉన్నట్లయితే చేతి పంపు నీరే ఉపయోగించుకునే వాళ్ళమని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూరు శ్రీపాల్ మాదిగ మరియు కాలనీవాసులు సంబంధిత కాంట్రాక్టర్ ను ప్రశ్నించగా మండల పార్టీ నాయకుడి ఆదేశానుసారం మేము చేతి పంపు కటింగ్ చేసిన తప్ప, మాకు రోడ్డు పోసుకోవడానికి అడ్డు కూడా లేదని తెలియజేశారు, చేతి పంపు కటింగ్ విషయమై పంచాయతీరాజ్ శాఖ ఏ ఈ కి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కు, గ్రామపంచాయతీ కార్యదర్శికి సిబ్బందికి గాని ఎలాంటి సమాచారం అందించకుండా చేతి పంపు తొలగింపునకు ఆజ్ఞాపించిన మండల నాయకుడే తిరిగి చేతి పంపును పునరుద్ధరించాలని దూరు శ్రీపాల్ కాలనీవాసులు డిమాండ్ చేశారు, పునరుద్ధరించని యెడల ఇట్టి విషయంపై, పంచాయతి రాజ్ శాఖ ఎస్. ఈ, మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొమిరె ఉపేందర్, దూరు నవీన్, దూరు ఉప్పలయ్య, ఏర్పుల ఐలయ్య, నకిరేకంటి యాకయ్య, ఇర్రి రామస్వామి, ఏర్పుల వెంకటమ్మ, దూరు ఉప్పలమ్మ, ఏర్పుల భద్రమ్మ, దూరు అజయ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ తోనే అభివృద్ధి సాధ్యం

బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకేలే విజేందర్...



అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిజెపి చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకేలే విజేందర్ అన్నారు. బిజెపి అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం చెందుర్తి మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో కోట్లాది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గృహాల నిర్మాణం, ఇతరత్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం ప్రపంచంలో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చే విధంగా పార్టీ కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు హనుమయ్య చారి, పత్తిపాక శ్రీనివాస్, లోకాజీ సతీష్, యువ మోర్చా మండల అధ్యక్షులు మొత్కుపల్లి రాజశేఖర్, బద్దం తిరుమల్ రెడ్డి, గోస్కుల కమలకర్, బోరుగాయ తిరుపతి, కొక్కుల నరేష్, అయోధ్య పర్శరాములు, లింగపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా పై చర్యలు తీసుకోండి

తాండూరు సబ్ కలెక్టర్‌కు బీజేపీ నేతల వినతి



అక్షర విజేత, తాండూర్

తాండూర్ లో ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం తాండూరు సబ్ కలెక్టర్కు ఉమా శంకర్ ప్రసాద్, తాండూరు బిజెపి నేతలు వినతి పత్రం అందజేశారు.

తాండూర్ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం....

తాండూర్ కాగ్నా నది నుంచి ఇసుకాసురులు రాత్రి, పగలు తేడా లేకుండా వందల సంఖ్యల ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే

ప్రశ్నించే వారిని బెదిరించి భయాందోళనకు గురి చేస్తున్నారు.

ప్రభుత్వ సహజ సంపద అక్రమంగా దుండగులు కొల్లగొడుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు ను వినతిపత్రం ద్వారా కోరారు.

ఇందుకు సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మాజీ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, ఉపాధ్యక్షులు మంతటి రాజు, తదితరులు ఉన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



## డాక్టర్.ఊర రామ్మూర్తి యాదవ్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని ప్రముఖ డాక్టర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కనివిని ఎరుగని రీతిలో రైతు భరోసా 9 వేల కోట్లను రైతుల ఖాతాలో 9 రోజుల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు కోటి 49 లక్షల ఎకరాల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, రైతు భీమా రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని 8 లక్షల వేల కోట్ల అప్పుల ఊబి లోకి నెట్టిందని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తూ ప్రజలను ఆదుకుంటుందని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలో 50వేల ఉద్యోగాలను అందించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విద్యా, వైద్యం కు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలంతా అండగా ఉంటున్నారని తెలిపారు. సన్న బియ్యం పంపిణీతో కొత్త చరిత్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పునాది వేసింది అన్నారు. ఫోన్ టాంపరింగ్ ఈ ఫార్ములా కార్ రేస్ లతో బి ఆర్ ఎస్ పార్టీ సతమతమవుతుందని ఆరోపించారు. టిఆర్ఎస్ త్వరలో రద్దు కావడం జరుగుతుందని లేదా మరో పార్టీలో విలీనం చేయడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల అవినీతి జరిగిందని దానికి నిదర్శనం కిందిస్థాయి ఏఈ లే 200 కోట్ల అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలతో సహా బట్టబయలైందని తెలిపారు. జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పటేల్ రమేష్ రెడ్డి పర్యాటక రంగంగా అభివృద్ధి కి కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు 10 కోట్లతో ఉండ్రుగొండ పిల్లలమర్రి వంటి పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటిస్తూ ఎస్సీ ల నుంచి 4 కి మంత్రులుగా చేయడంతో పాటు స్పీకర్ పదవి సైతం ఎస్సి కి కేటాయించిందని అదేవిధంగా డిప్యూటీ స్పీకర్ ఎస్టీల కేటాయించిందని తెలిపారు. 5 ఎమ్మెల్సీలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సమస్త స్థానం కల్పించిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెలుగు వెంకన్న, జ్యోతి కరుణాకర్ వల్దాసు దేవేందర్, ఫరూక్, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్ బంటు చొక్కాయ్య, అంజయ్య, పిల్లల రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లిలోని సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన జెడ్‌సి

**– సమస్యల గురించి వివరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..**



**అక్షర విజేత కాప్రా చర్లపల్లి:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి డివిజన్లోని సమస్యల గురించి ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ( ఐఏఎస్ ) నీ మర్యాద పూర్వకంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చర్లపల్లి డివిజన్ లో పర్యటించినప్పుడు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ కాలనీ లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలోనే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులోకి ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

**-గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి-**
**జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ )అశోక్ కుమార్**




**అక్షర విజేత, రాయికల్:**

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలనీ,గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలనీ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను,స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని సంబంధిత పోలీస్ సిబ్బందికి సూచించారు.

ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ,స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలనీ,ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా,షీ టీమ్స్,ట్రాఫిక్ నియమాలు,సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరు కృషి చేయాలని,సిబ్బంది,అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని,ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు రాయికల్ ఎస్.ఐ.సుదీర్ రావు,ఏ .ఎస్సై దేవేందర్, సిబ్బంది ఉన్నారు.

# ఎల్ఎస్ బేకరీకి రూ.5000/- లు పెనాల్టీ



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

పురపాలక సంఘము, పట్టణంలోని చర్చి కాంపౌండ్ రోడ్డులో గల ఎల్.ఎస్.బేకరీ పై నిన్న సీతారాం పురం కు చెందిన వారు కేక్ తిని అస్వస్థత కు గురి ఆయిన విషయమై సోషల్ మీడియాలో వొచ్చిన వార్త కు గాను మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ ఆదేశంల మేరకు మున్సిపల్ సానిటరీ సిబ్బంది మంగళ వారం రోజున ఎల్ ఎస్ బేకరీ ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్ధములను పరిశీలన జరిపి షాప్ యాజమాన్యానికి రూ 5000/- లు పెనాల్టీ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ , యాదగిరి,ఎన్విరాన్ మెంట్ ఇంజనీరు శివ ప్రసాద్,వార్డ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జవాన్లు విక్రమ్ ,మల్లికార్జున్ ,తదితరులు పాల్గొన్నారు

# ఊట్కూరు మండలం నూతన ఎంఈఓగా మాధవి మేడం



**అక్షర విజేత నారాయణపేట జిల్లా/ఊట్కూర్**

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జిహెచ్ఎంగా పనిచేస్తున్నటువంటి మాధవి ఊట్కూరు మండల నూతన గా అదనపు బాధ్యతలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టిన మాధవి మేడం నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాధవి మేడం మాట్లాడుతూ ఉపాధ్యాయులందరి సహకారంతో ఊట్కూరు మండలంలోని ప్రతి పాఠశాలను అభివృద్ధి పథంలో నడుపుతానని, ఉపాధ్యాయులందరి సహకారంతో ఉట్కూరు మండల విద్యా వ్యవస్థను నారాయణపేట జిల్లాలోనే ముందు ఉంచుతానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కుసుమ, తపస్ మండల కార్యదర్శి గోపాల్, తపస్ నాయకులు మురళీధర్, రాములు ,వెంకటేష్ ,జయశ్రీ, ఫజలూరి రెహమాన్, పారిజాత ,సంగీత, అనంత కుమార్ రెడ్డి,విజయలక్ష్మి, సంతోష్, అశోక్, కిరణ్ ,బల్లేష్ ,నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో 61 వేల 666 మంది రైతు ఖాతాల్లో రూ.48 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**౨-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రైతుభరోసా పథకం లో భాగంగా పంట పెట్టుబడి సాయం అందిస్తున్న దని.. ఇందులో భాగంగా వానాకాలం 2025 కి సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 61 వేల మంది రైతు ఖాతాల్లో 48 కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటన లో తెలిపారు.జిల్లాలో 86234 మంది రైతులకి గాను, 103 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా 61666.( 48 కోట్లు) మంది రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ నందు పొందు పరచడం జరిగిందని, మిగిలిపోయినటువంటి రైతులకు వారం పది రోజులు లోపల వ్యవసాయ భూమి కలిగిన ప్రతి రైతుకి రైతు భరోసా నిధులు జమ చేయబడతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దేవరకొండ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో సిఈసి గ్రూప్‌ను నార్కట్పల్లికి మార్చిన సిఈసి గ్రూపుని వెంటనే తిరిగి ఇవ్వాలి

**సామాజికవేత్త బిసి సంక్షేమ సంఘం**
**రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.**




**అక్షర విజేత, దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో ఆఫీసులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డి ఎ ఓ సరోజా పవన్ కలిసి బీసీ గురుకులాలో మార్చిన సి ఈ సి గ్రూపును దేవరకొండకు ఇవ్వాలని వినత పత్రం అందించారుగ్రూఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల బాలురు కొలుముంతలపాడు, కొండమల్లేపల్లి బాలికల పాఠశాలలో ఉన్నటువంటి సి ఈ సి గ్రూపుని ఇక్కడి నుంచి నార్కెట్ పల్లి కి మార్చడం సరి కాదన్నారు ఈ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం సి ఈ సి గ్రూపుని మార్చడం వల్ల పేద విద్యార్థులకు నష్టం కలిగే అవకాశం ఉన్నది తక్షణమే జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ,ఆర్ సి ఓ, నల్గొండ వారు ఆలోచన చేసి ఉన్నటువంటి సి ఈసి గ్రూపును దేవరకొండ గురుకులాలకు మార్చాలి మార్చని యెడల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి మా గురుకులాలకు మా గ్రూపుని విద్యార్థుల ఉన్నంత విద్య కోసం పేద విద్యార్థుల అభ్యున్నత కోసం పోరాటం చేసి సాధించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పం వీరయ్య, పున్నం వెంకటేష్, తూటుపల్లి శ్రీను, లౌడియ భాషా నాయక్, కద్దాల బాలస్వామి, మాకం చంద్రమౌళి, గడ్డం బిక్షమయ్య, గండూరు లక్ష్మణ్, కానుగుల మధు మేదర్, సంఘం వెంకటయ్య, కొలుకులా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా జర్నలిస్ట్స్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

**వరంగల్ జిల్లా కలెక్టర్,డీఈఓకు కృత్ఞతలు తెలియజేసిన టీఎస్ జేయూ.**



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ వరంగల్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ నీ కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ని కల్పించాలంటూ వరంగల్ జిల్లా డిఈఓకి తెలియపరచగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళ వారం రోజున వరంగల్ జిల్లా డీఈఓ ఎం. జ్ఞానేశ్వర్ జర్నలిస్ట్స్ పిల్లలకి రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్జేయు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జేయు వరంగల్ జిల్లా నాయకులు వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న టువంటి వర్కింగ్ జర్నలిస్ట్స్ పిల్లలకి ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డీఈఓ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 11 వసంతాలు పూర్తయిన నరేంద్ర మోడీ సుపరిపాలన



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 వసంతాలు పూర్తి పూర్తయిన సందర్భంగా ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం కోటేశ్వరావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన ఎంతో అభివృద్ధి చెందిందని ఆర్థికంగా మూడో స్థానంలో భారతదేశం ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి మహిళల పట్ల అభిమానం, వ్యవసాయదారుల మీద స్వాభిమానం,విద్య,వైద్య, రోడ్లు, రైల్వే వంటి ఆర్థిక అభివృద్ధి సాధించిందంటే ఇది కేవలం నరేంద్ర మోడీ వల్ల సాధ్యమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం 229,232 బూతు స్థాయి అధ్యక్షులు అనిత ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ కోటయ్య,అద్దంకి నాగేశ్వరావు, కనక బోసు,తగిరాల సుజాత, కందుకూరు కోటమ్మ, దేవరకొండ ఏసు మని, దేవరకొండ రామయ్య, మీసాల వెంకయ్య, దేవరకొండ పుల్లయ్య,సగ్గుర్తి చిలకమ్మ, ముక్కల కంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## ఎకన్నగూడెం బ్రిడ్జి పనులను పరిశీలించిన డాక్టర్ తెల్లం వెంకట్రావు



**అక్షర విజేత. వెంకటాపురం. (నూగురు)**

వెంకటాపురం మండలం, ఎకన్నగూడెం గ్రామం ప్రధాన రహదారి అయిన చర్ల నుంచి వెంకటాపురం మార్గం మధ్యలో బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు నాణ్యతలోపం లేకుండా పనులను ఆలస్యం చేయకుండా వచ్చే వర్షాకాలం నాటికి బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యే విధంగా పనులు చేయాలని కాంట్రాక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం కాపాడుటలో మా వంతు సహకారం అందిస్తాము

**- తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి**




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

జిల్లా కేంద్రంలో తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం కాపాడుటలో మా వంతు సహకారం అందిస్తామని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణంలో భాగం గా పాఠశాలలో పిల్లలచే మొక్కలు నాటించి పిల్లలకు పర్యావరణం పై అవగాహన కల్పించి భవిష్యత్ తరాలకు మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని ఇవి లేకపోతే మానవుని మనుగడ లేదని, ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వచేయడం వంటి పలు అంశాలపై అవగాహన కల్పిస్తుడడం అభినందనీయమని అన్నారు. పర్యావరణం పై మక్కువతో మేము కూడా మా వంతుగా మొక్కలు నాటుతూ వాటిని కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హామిద్ ఖాన్, మండల అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, కార్యదర్శి నాగేశ్వరరావు,, జి వెంకటేశ్వర్లు వి రాములు, వి రామ్ రెడ్డి, తప్పెట్ల శ్రీరాములు, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు







**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా వాసవి క్లబ్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ తెలిపారు. మంగళవారం సూర్యాపేటలో వాసవి క్లబ్ ల ద్వారా ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో 8 క్లబ్బుల ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, వాటర్ ట్యాంకులు, వ్యాపార అభివృద్ధికి పేద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్ ఆర్యవైశ్యుల ద్వారా ఏర్పడి భారత దేశంలోనే కాకుండా 25 దేశాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. 33 జిల్లాలో లక్ష మంది సభ్యులతో కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. 2025 సంవత్సరంలో విద్య వైద్యం, వ్యాపార నిమిత్తం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష మంది సభ్యుల్లో పేద విద్యార్థులు చదువు కొరకు కోటి రూపాయలు వడ్డీ లేని రుణాలు, స్వయం ఉపాధి పథకం కు 50 వేల రూపాయలు వడ్డీ లేని రుణాలు 300 మందికి అందజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం కొరకు తక్షణ సహాయంగా కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్యుల్లో చనిపోయిన వారికి 25వేల రూపాయలు సహకారం, పేద ఆర్యవైశ్యులకు వివాహం నిమిత్తం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 52 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, డిసెంబర్2024 నెల నుండి జనవరి నెల2016 వరకు 10 కోట్లతో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. వాసవి క్లబ్ ద్వారా తాత్కాలిక కార్యక్రమాలు కాకుండా సమాజానికి ఉపయోగపడే శాశ్వత కార్యక్రమాలు నిర్వహించాలని సూర్యాపేట క్లబ్ నిర్వాహకులకు తెలిపారు. వాసవి వనిత క్లబ్ ద్వారా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు 1000 లీటర్ల వాటర్ ట్యాంక్, డయాబెటిక్ క్యాంప్, పేద విద్యార్థులకు స్కాలర్షిప్, విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, సింగర్ కొండ రవీందర్ తోట శ్యాం ప్రసాద్, రాచర్ల కమలాకర్, గుండా శ్రీదేవి, బిక్కుమల్ల కృష్ణ, వెంపటి శబరి, డిస్టిక్ ఇన్చార్జి గో సేవ మిట్టపల్లి రమేష్ వనితా క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి జెడిసి బుద్ధ శ్రీనివాస్ సెక్రటరీ పాలవరపు భవాని కోశాధికారి లకుమారపు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి చీరలతో చేతినిండా ఉపాధి

- గడువులోగా మొదటి చీర అందించాలి...
- రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలి...
- బతుకమ్మ చీరల బకాయిలు 280 కోట్లు చెల్లించాం...
- రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసాము...
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...
- సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమలో ఇందిరా మహిళా శక్తి
- చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించిన విప్,
- చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా
- రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ...



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తితో చేతినిండా పని కల్పిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్లలోని గణేష్ నగర్ లో ఉన్న మామిడాల నారాయణ, కొండ సుభాష్ కు మరమగ్గాల యూనిట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి మంగళవారం చీరల ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వేముల శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితర కార్మికులతో ప్రభుత్వ విప్, ప్రిన్సిపల్ సెక్రటరీ, కలెక్టర్ మాట్లాడారు. ప్రతి రోజు ఎన్ని మీటర్ల చీర ఉత్పత్తి చేస్తున్నారని? వారానికి ఎంత ఆదాయం వస్తుందని? అడిగి తెలుసుకున్నారు. చీరల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బంది ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. తమకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని కార్మికులు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి, కార్మికులను ఆదుకునేందుకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఇందులో భాగంగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళ శక్తి కింద చీరల ఉత్పత్తి ఆర్డర్లు అందించామని తెలిపారు. కార్మికులు, ఆసాములు కోరిన విధంగా ధర నిర్ణయించామని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి చీరలతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులు, ఆసాములకు దాదాపు 8 నెలల పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. గతంలోని బతుకమ్మ చీరల బకాయిలు దాదాపు 280 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా దశాబ్దాల కల నెరవేరుస్తూ వేములవాడలో 50 కోట్ల రూపాయలుతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన యార్న్ అంతా అక్కడ అందుబాటులో పెడుతున్నామని తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖ ఆర్డర్లు సిరిసిల్లకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కార్మికులు ఉపాధి లేక ఇబ్బంది పడేవారని ఇప్పుడు చేతినిండా పని ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఆర్డర్లను ఆసాములు, కార్మికులు సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సెస్ పరిధిలోని బ్యాక్ బిల్లింగ్ సమస్య కోర్టు పరిధిలో ఉందని దానిపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం చేనేత జౌళి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అవసరమైన ఆర్డర్లన్నీ రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ప్రతివారం రూపాయలు 4000 నుంచి 5000 వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇందిరా మహిళల శక్తి చీరల ఆర్డర్ పొందిన వారు మొదటి చీర ఉత్పత్తిని త్వరగా పూర్తి చేసి అందజేయాలని సూచించారు. రెండో చీర ఆర్డర్ కు సిద్ధం కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఉనికిని చాటలి

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా పోరాటాలు చేయాలి
## మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు...




**అక్షర విజేత ఎర్రుపాలెం:**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల నిర్వహణపై కీలక ప్రకటన విడుదల చేసే యోచనలో ఉన్నట్లు కొన్ని సూచనలు కనిపిస్తున్నాయని దానికి సిపిఎం పార్టీ సర్వం సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థాని కమండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో నల్లమోతు హనుమంతరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో గోపాలరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్న తీరుతెన్నులను, అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల విషయంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్ లో జమ చేయటంలో గల ఆంతర్యమేమిటో తేటతెల్లమైందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక,కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై అనునిత్యం సత్సంబంధాలు కలిగి పార్టీ బలోపేతానికి సంఘటితంగా కృషి చేయాలని,జులై 9 వ తారీఖున జరిగే దేశవ్యాప్త సారవత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, మండల కమిటీ సభ్యులు సగ్గుర్తి సంజీవరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు,షేక్ లాల, దూదిగం బసవయ్య,జార్జి టెన్నిషన్, నాగులవంచ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధుల సమీక్ష




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో మంగళవారం సమీక్షా పర్యటన జరిగింది. ఈ నెల 9వ తేదీన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అందులో హనుమాన్ నగర్ వాసులు తమ సమస్యలు వివరించారు. ప్రధానంగా డ్రైనేజ్, వర్షపు నీటి ప్రవాహం, ఎలక్ట్రికల్ స్తంభాల కొరత, లో వోల్టేజ్ సమస్య, కాలనీలోని కుక్కల షెడ్డు తొలగింపు, డంపింగ్ వ్యర్థాల వల్ల వచ్చే వాసన సమస్యలను ప్రస్తావించారు. దీంతో చిన్నపిల్లలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు.ఈ నేపథ్యంలో, ఈరోజు ఎమ్మెల్యే ఆదేశం మేరకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి హనుమాన్ నగర్ లో పాదయాత్ర చేశారు. పాదయాత్రలో ప్రజల నుంచి సమస్యలు విని, అధికారులకు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఏఈ ఆశ, డిఈ అఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, కరెంట్ లైన్మెన్, స్ట్రీట్ లైట్ డిపార్ట్మెంట్ కృష్ణ, డివిజన్ సెక్రటరీ హరినాథ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, ఖదీర్ బాయ్, బుర్రి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న గ్రామ గ్రామాన ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను,నిర్వహించాలి

## ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంచార్జీ బక్కని రవి మాదిగ



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండల సుబాన్ పూర్ గ్రామం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరక

సుభాన్పూర్ గ్రామంలో కమిటీ నీ సంస్థగతంగా బలోపేతంగా సుభాన్పూర్ గ్రామ ఎమ్మార్పీఎస్ , ఎంఎస్ఎఫ్ , ఎం ఎస్ పి నూతన కమిటీని మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ , మండల ఉప అధ్యక్షుడు మల్లేష్ మాదిగ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది అనంతరం మాట్లాడుతూసమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను అజెండాగా తీసుకొని అన్నగారు ముందుకు పోయే ప్రయాణంలో సంస్థాగతంగా గ్రామస్థాయిలో జాతిని బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు అలాగే ఎమ్మార్పీఎస్ గద్దెలు లేని చోట ఏర్పాటు చేసుకొని జులై 7న జరిగే 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున మన జాతి తో పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి ఘనంగా గ్రామ, గ్రామాన పిలుపునిస్తూ, నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ చేయించడం జరిగినది అలాగే కృష్ణ మాదిగ,కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు, 30సం ఉద్యమం సాధించిన విజయాలను జాతి బిడ్డలకు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మంద కృష్ణ మాదిగ కి సుదీర్ఘ పోరాటం చేసి ఎందరో అమరవీరులు ప్రాణాలు త్యాగం చేసి జాతి కోసం నిలిచారు సామాజిక అంశాల పై పోరాటం చేసి ఆరోగ్య శ్రీ,వికలాంగులు,వితంతువులు , వృద్ధుల పెన్షన్లను బియ్యం కోట పెంపు ఎస్సీ ,ఎస్టి, అట్రాసిటీ పాస్టక్ కోర్టు లు అని తెలిపారు.

ఎమ్మార్పీఎస్ సుభాన్పూర్ తన గ్రామ కమిటీ సభ్యులు అధ్యక్షులు వరకల కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్ మాదిగ,కోశాధికారి ఎర్ర ప్రవీణ్,

కార్యదర్శి ఎర్ర విక్రమ్,

ప్రధాన కార్యదర్శి సిద్ధాపురం రమేష్,అధికార ప్రతినిధి కల్లు శేఖర్,ఎన్నిక చేయడం జరిగినది సలహాదారులుగా,

ఎర్ర వెంకటయ్యా, మక్కల్ క్రిష్ణయ్య,వరకల మస్తాన్, ఈ కార్యక్రమంలో

ఎం ఎస్ పి మండలం అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉప అధ్యక్షుడు మల్లేష్ మాదిగ , జంగయ్య మాదిగ, శంకరయ్య మాదిగ, కుమార్ మాదిగ, వెంకటయ్యా మాదిగ, శేఖర్ మాదిగ తదితర ఎమ్మార్పీఎస్ గ్రామ పెద్దలు జాతి బిడ్డలు పాల్గొన్నారు,

# కంటోన్మెంట్ భవిష్యత్తుపై సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు ను మంగళవారం సెక్రటేరియట్ లో కలిసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసి కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేయడానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతం అయ్యేలా చూడాలని, ప్రక్రియ ఆలస్యమయ్యే పక్షంలో కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించేలా చూడాలని కోరారు.కంటోన్మెంట్ బోర్డుకు 2020 జనవరి లో ఎన్నికలు జరగాల్సి ఉన్నా ఎన్నికలు జరగలేదని,నామినేటెడ్ సభ్యులతో గత 5 ఏళ్లుగా బోర్డు నడుస్తోందని అన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు ప్రజాస్వామ్య యుతంగా ఐదేళ్లకోసారి ఎన్నికలు జరపాలని, ప్రజలు తాము ఓటు వేసి ఎన్నుకున్న ప్రతినిధులు బోర్డు లో ఉంటే తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలకు వెసులు బాటుగా ఉంటుందని అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారం వేగవంతగా జరుగుతాయని ఎమ్మెల్యే వివరించారు.

# ఎమ్మెల్యే రాకతో మున్సిపల్ అధికారుల అప్రమత్తం



**అక్షర విజేత బెల్లంపల్లి**

ఎమ్మెల్యే రాకతో మున్సిపల్ అధికారుల అప్రమత్తం గత కొన్ని నెలలుగా పైపులైన్ పగిలి నీరు వృధా పోతున్నా కూడా పట్టించుకోని మున్సిపల్ అధికారులు మంగళవారం రోజున పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు కౌన్సిలింగ్ సందర్భంగా ఎమ్మెల్యే వస్తున్నారు అని తెలిసి చుట్టు పక్కల ఉన్న పొదలు, మంచినీటి పైప్ లైన్ పగిలిపోయి ఉండగా ఈరోజు మరమ్మత్తులు చేపించడం అనేది చాలా విడ్డూరంగా ఉంది రోజు ఏదో రకంగా ఎమ్మెల్యే కానీ, ఉన్నత అధికారులు గానీ పాలిటెక్నిక్ కళాశాల దారికి వస్తే బాగుంటుందని ఎంసీపీఐయు పార్టీ తరఫున, రెండవ వార్డ్ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం

# సింగరేణి సంస్థను బలోపేతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





**అక్షర విజేత, గణపురం:**

సింగరేణిసంస్థను బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతెలిపారు. మంగళవారంకెటికె2పరిశీలించారు.అనతరం జిఎం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన మార్కెట్ పరిస్థితిలకు అనుగుణంగా సింగరేణి ఎదగాలనిసూచించారు.బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ రంగాల్లోకి విస్తరించాలని సూచించారు.45 వేలకు పైబడిన ఉద్యోగులు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ, భవిష్యత్తు తరాలకు ఉపాధిని అందించే సింగరేణి బలోపేతం కావడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.సింగరేణి లాభాల్లో ఉండి సంస్థ ఉద్యోగులకు, సింగరేణి ప్రాంత ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరగాలన్నది ప్రభుత్వ ప్రధాన ఆలోచన అని డిప్యూటీ సిఎం తెలిపారు.గతంలో బొగ్గు రంగంలో సింగరేణి, కోల్ ఇండియాలది ఏకచత్రాధిపత్యం కానీ ఇటీవలప్రపంచ వ్యాప్తంగా బొగ్గు రంగంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో మార్కెట్లో పోటీకి తట్టుకొని సింగరేణి నిలబడాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.ప్రైవేట్ కంపెనీల బొగ్గు ఉత్పత్తి వ్యయం, ఆ కంపెనీలు బహిరంగ మార్కెట్లో బొగ్గు ఏ ధరకుఅమ్ముతున్నాయి, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, బహిరంగ మార్కెట్లో సింగరేణి బొగ్గుకు ఉన్న ధర ఎప్పటికప్పుడు అధికారులు, సిబ్బంది పోల్చుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.ఈ ఉత్పత్తి వ్యయం, మార్కెట్లో బొగ్గు ధరలకుసంబంధించినవివరాలను సింగరేణి కార్మికులకు అవగాహన కలిగేలా మైన్స్ వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలని, సింగరేణి కార్మికులు, అధికారులకు అవగాహన కల్పించాలని డిప్యూటీసీఎంసూచించారు.ఇదంతా ఒక భాగమైతే మైనింగ్ రంగంలో 136 సంవత్సరాల అనుభవం ఉన్న సింగరేణి కంపెనీ బొగ్గుతోపాటు ఇతర మైనింగ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టి లాభాలు ఆర్జించే ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ప్రపంచంలో ఉన్న క్రిటికల్ మినరల్స్ ఏమిటి , వాటికి ఉన్న డిమాండ్ ఎంత అన్న అంశాలపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్స్ ను నియమించుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్తు గురించి ఆలోచన చేయకపోతే ముందు తరాలకు నష్టం చేసినట్టు అవుతుందని డిప్యూటీ సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణిలో పూర్తిగా వ్యాపారమే కాదు మానవీయ కోణం కూడా ఉండాలని తెలిపారు.సింగరేణి మైన్ కార్యకలాపాలు జరిగే ప్రాంతం మొత్తం వరకు అక్కడి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రెండు గ్రామాలు ప్రభావితం అవుతున్నాయని స్థానికులు తెలిపారు, ఈ అంశంపై విచారణ చేయాలని, సింగరేణి మైన్స్ కోసం భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన జాబితా పై విచారించాలని అర్హుల జాబితా పంపాలని అధికారులను ఆదేశించారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం ఇటీవల కల్పించాం, సింగరేణిలోని శాశ్వత ఉద్యోగులకే కాదు కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చెల్లిస్తున్న విషయాన్ని సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సింగరేణి డైరెక్టర్ పా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఇంటింటి ప్రచారం



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలో జిల్లా పార్టీ ఆదేశానుసారం నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్,మండల ప్రధాన కార్యదర్శి పొనగాని రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి, కుక్కమూడి రమేష్ ,మండల కోశాధికారి వడ్డం రాజశేఖర్, బూత్అధ్యక్షులు రేపాక సంతోష్, సంఘూలాల్ నాయక్ పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



## తాళ్లగడ్డలో 29వ వార్డు అంగన్వాడి సెంటర్లో చౌదరి చెరువు కట్ట పాఠశాలలో సామాజిక సేవకులు

యార్కచర్ల శివకుమార్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శివకుమార్ ఆధ్వర్యంలో కీ'శే యార్కచర్ల వెంకటయ్య పేరు మీద అంగన్వాడి పిల్లలకు పలకలు, బలుపాలు అందజేయడం జరిగింది. అంగన్వాడీ కేంద్రని బలోపేతం చేసుకోవడం కొరకు తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ డి. జ్యోతి ఆయమ్మ కె. ఇద్దమ మరియు తల్లిదండ్రులు హాజరయ్యారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన.. ఏఎంసి చైర్మన్ నరసింహారావు



అక్షర విజేత ఎర్రుపాలెం:

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మధిర శాసనసభ్యులు మల్లుభట్టి విక్రమార్క చొరవతో ఎర్రుపాలెం మండలంలో పలు గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.4,98,500 లక్షల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు,మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మంగళవారంల బ్ధిదారులకు అందజేశారు.అనంతరం బండారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కాంక్షించే మన ఆపద్బాంధవుడు భట్టి విక్రమార్కని కొనియాడారు కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమొ లు వెంకటకృష్ణ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు,కిసాన్ సెల్ అధ్యక్షులు తలప రెడ్డి నాగిరెడ్డి, నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చి మా కుటుంబాన్ని ఆదుకోండి



అక్షర విజేత నర్సింహులపేట

మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ తూడిమాణిక్యం గత నెల10-5-2025 రోజున ఉపాధి హామీ కూలీలతో పని చేపిస్తూ వడదెబ్బ తగిలి తీవ్ర అస్వస్థకు గురికాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఫీల్డ్ అసిస్టెంట్ మరణించిన విషయంపాఠకులకు విధితమే, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు తిరిగి మా కుటుంబం లో ఒక్కరికి ఇప్పించి, విధి నిర్వహణలో తన భర్త మరణించినందుకుగాను ఎక్స్ గ్రేసియో ఇప్పించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని, తనకి ఇద్దరు కూతుర్లు మాది నిరుపేద కుటుంబమనిఫీల్డ్ అసిస్టెంట్ భార్య తూడి కళ్యాణి మంగళవారం రోజున ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రం సమర్పించి వేడుకున్నది. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు రాములు, వీరన్న,టి.ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది, మరియు తూడి వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ఇంటింటి ప్రచారం

అక్షర విజేత, గణపురం:



గణపురం మండల కేంద్రంలో జిల్లా పార్టీ ఆదేశానుసారం నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో గణపురం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్,మండల ప్రధాన కార్యదర్శి పొనగాని రాజశేఖర్, మండల ఉపాధ్యక్షులు మాదాసు మొగిలి, కుక్కమూడి రమేష్ ,మండల కోశాధికారి వడ్డం రాజశేఖర్, బూత్అధ్యక్షులు రేపాక సంతోష్, సంఘూలాల్ నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజాపాలనలోనే గ్రామాల అభివృద్ధి

ఆరుట్ల చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో 1.40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం.
రాష్ట్రంలో విద్యావ్యవస్థ మెరుగుపరిచడానికి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.
మంచాల మండలంలో 435 మందికి ఇళ్ళ మంజూరు పత్రాల అందజేత





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల వారి సొంతింటి కలను సాకారం చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలంలోని ఆరుట్ల, చెన్నారెడ్డి గూడ గ్రామాల్లో పర్యటించిన ఆయన 1.40 లక్షల రూపాయలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆరుట్లలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న మొట్టమొదటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మంచాల మండల కేంద్రంలో మంచాల మండలానికి చెందిన 435 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను, మండల పరిధిలోని 53 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు, గత పదేళ్ల కాలంలో వెనుక బడిన విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేయడానికి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్రంలో మొట్టమొదటగా ఆరుట్ల గ్రామంలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్ని రకాల వసతులు ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అవుతుందని అన్నారు. గత పదేళ్లలో ఏ ఒక్క పేదవాడికి న్యాయం జరుగలేదని ఒక్క కుటుంబానికి ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంచాల మండలానికి 435 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, రాబోయే రోజుల్లో ప్రతి ఒక్క పేదవాడికి ఇండ్లు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, గుండెమోని జయమ్మ, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సాతిరి ఎల్లేష్, కొర్ర పాండు, మండల పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, సుంకరి పాండరీనాథ్, ఎడమ నరేందర్ రెడ్డి, జెనిగ వెంకటేష్, ప్రేమాకర్ రెడ్డి, ముచ్చర్ల వెంకటేష్, కావలి శ్రీనివాస్, అనంగల్ల యాదయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, మారగోని మాసయ్య గౌడ్, మార సురేష్, గోరె వీరేష్, ఎర్పుల రాజు, అంతటి రాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, అధికారులు ఎమ్మార్వో ప్రసాదరావు ఎంపీడీఓ బాలశంకర్, ఆరుట్ల స్కూల్ హెచ్ఎం గిరిధర్ గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. !

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్సలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిని యోగక్షేమాలు మరియు ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకొని శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డిని ఘనంగా శాలువతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ సన్మానించారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచిసుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, బండారి గంగాధర్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్, జంగం వెంకటేష్, ఉష గోనిశంకర్, కమలాపూల్ సింగ్, తదితరులు కలిశారు.



## కొడుపాక 33 /11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌కు రూ. 12.34 లక్షలు మంజూరు

విద్యుత్ నియంత్రణ సలహా మండలి సభ్యులు శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



అక్షరవిజేత,పాపన్నపేట

పాపన్నపేట మండలం కోడుపాక 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల పనులకు రూ. 12.34 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి కొడపాక గ్రామాన్ని సందర్శించగా గ్రామస్తులు విద్యుత్ సబ్ స్టేషన్ లో సుదీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను వివరించారు. విద్యుత్ నియంత్రణ సలహా మండలి సభ్యుని హోదాలో సమస్యను ప్రభుత్వం, సీఎండీ దృష్టికి తీసుకెళ్లి సబ్ స్టేషన్ లో మౌలిక వసతుల కల్పన కోసం రూ.12.34 లక్షలు మంజూరయ్యాయని శశిధర్ రెడ్డి వివరించారు. నిధులను మంజూరు చేయించిన శశిధర్ రెడ్డి కి కొడపాక గ్రామస్తులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## యువకులకు గ్రామస్తులకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్,నిర్వహించే విధులు రికార్డ్స్ గురించి అవగాహన



అక్షర విజేత గజ్వేల్:

యువకులకు,గ్రామస్తులకు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ నిర్వహించే విధులు,రికార్డ్స్ గురించి మంగళవారం రోజు అవగాహన కల్పించిన మర్కూక్ ఎస్సై దామోదర్.ఈ సందర్భంగా మర్కుక్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ ఫిర్యాది ఎలా స్వీకరిస్తారు,కేసు నమోదు ఎఫ్ఐఆర్,ఒక వ్యక్తి పై కేసు నమోదు అయితే ఎన్ని రికార్డులలో అతని పేరు ఉంటుంది,పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పోలీస్ స్టేషన్ ఫంక్షన్ ఎలా జరుగుతుంది, పోలీసులు నిర్వహించే విధులు పెట్రోల్ కార్,పిబ్లూ కోల్ట్స్,రైటర్,సెక్షన్ ఇన్చార్జి విధులు,డయల్ 100 కాల్ వస్తే పోలీసులు ఏ విధంగా సంఘటన స్థలానికి చేరుకుంటారు.ప్రజల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థి దశలో చదువుకునే యువకులపై ఏదైనా కేసు నమోదు అయితే ప్రైవేటు,ప్రభుత్వ ఉద్యోగం వచ్చే అవకాశం ఉండదు అని,ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్

› అభినందించిన డిపో మేనేజర్...

అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

వేములవాడ డిపో కి చెందిన (టీఎస్ 23 టీ 0937) బస్సులో చందుర్తి మండలం రామారావు పల్లెకు చెందిన ఓ ప్రయాణికురాలు తన ఫోన్ ను బస్సులో పోగొట్టుకోగా ఆర్టీసీ ప్రైవేట్ డ్రైవర్ నరేష్, కండక్టర్ లక్ష్మణ్ తిరిగి ప్రయాణికురాలికి తన ఫోన్ ను అందించి నిజాయితీని చాటుకున్నారు. చందుర్తి మండలం రామారావు పల్లె లో ప్రయాణికురాలు బస్సు ఎక్కి వేములవాడ వెళ్ళింది. అయితే తన ఫోన్ బస్సులోనే పడిపోవడంతో ప్రయాణికురాలు వెంటనే అదే ఫోన్ కు కాల్ చేసింది. ఫోన్ మాట్లాడిన కండక్టర్ మీ ఫోన్ మా దగ్గరే ఉంది. మరో ట్రిప్ కి మీ ఊరికి వచ్చి మొబైల్ ఇస్తామని చెప్పి తిరిగి మొబైల్ అందించారు. ఖరీదైన మొబైల్ ను తిరిగి ప్రయాణికురాలికి అందించిన కండక్టర్, డ్రైవర్ ల నిజాయతీని చూసి డిపో మేనేజర్ వారిని అభినందించారు.



# జిపిఎఫ్ వర్తింపచేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి

## తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ వినతి





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కి మార్పు కోరుతూ నియమితులైన విద్యుత్ ఉద్యోగులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. 1999 నుంచి 2004 మధ్య కాలంలో నియమితులైన ఉద్యోగులకు జిపిఎఫ్ వర్తింపజేయాలన్న డిమాండ్‌ను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డిని జేఏసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల వినతిని ఆమోదించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర పంటలకు నీటిని అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యోగులు ఇచ్చిన వినతిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్ కో సీఎండీకి పంపిస్తానన్నారు. ప్రభుత్వం పరిధిలో 2004 వరకు జిపిఎఫ్ వర్తించుతున్న విధంగానే విద్యుత్ ఉద్యోగులకూ వర్తించాలన్న మీ అభ్యర్థనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర శాసనసభలోనూ ఈ అంశాన్ని ప్రస్తావిస్తాను" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీద నమ్మకం ఉందని, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కోటి రూపాయల బీమా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈపీఎఫ్ నుండి జిపిఎఫ్‌కు మార్పు కూడా రాష్ట్రంలోని సుమారు 5 వేల మంది ఉద్యోగులకు వర్తించేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ బాలేష్ కుమార్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్, శ్రీరామమూర్తి, మల్లేశ్, భాషెట్టి సురేష్ కుమార్, గంగారాం, నాయక్, రాజేందర్, చంద్రశేఖర్, శంకర్ నాయక్, సతీష్, హరికృష్ణ, బి. శ్రీనివాసు, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల మండలంలో 8,488 రైతులకు రైతు భరోసా

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



మల్యాల మండలంలో రైతు భరోసా వానకాలం 2025-26 కు గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16వ తేదీ నుండి రైతు బ్యాంకు ఖాతాలో ఎకరానికి 6 వేల చొప్పున ఖాతాలో జమ చేస్తున్నారని మల్యాల మండలానికి సంబంధించి ఇప్పటి వరకు మల్యాల క్లస్టర్ నందు 2363 రైతులకు గాను 1,63,86,188 రూపాయలు,మానాల క్లస్టర్ నందు 2306 మంది రైతులకు గాను 1,44,21,578 రూపాయలు,నూకపల్లి క్లస్టర్ నందు 2333 మంది రైతులకు గాను 1,55,81,392 రూపాయలు మరియు తాటిపెల్లి క్లస్టర్ నందు1486 రైతులకు గాను 1,06,74,635 రూపాయలు రైతు ఖాతాలో జమ అయ్యాయని.మల్యాల మండలం మొత్తానికి 8,488 రైతులకు 5,70,63,793 రూపాయలు రైతు భరోసా జమ అయ్యాయని మండల వ్యవసాయ అధికారి కే.చంద్ర దీపక్ ప్రకటనలో తెలిపారు.

# బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి మహాపూజలు!!

**అక్షర విజేత శివంపేట.**



దేశంలోనే ఎక్కడ లేని విదంగా ప్రపంచంలో ఎక్కడ లేని విదంగా మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై, ప్రతి నిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళ వారం ఉదయం అమ్మవారికి మహాపూజలు నిర్వహిం చడం జరిగినది. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి, అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగించే బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో మన ఆరోగ్యం మన చేతుల్లో నే






**-మండల వైద్యాధికారి నరేష్**

**అక్షర విజేత గరిడేపల్లి**

మన ఆరోగ్యం మన చేతులలోనే మన చేతలలోనే ఉంటుందని దీనిని దృష్టిలో పెట్టుకుని మన జీవనశైలిని సాగించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉధృత అతిసార నియంత్రణ పక్షోత్సవాల కార్యక్రమం పై గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వారి ఆరోగ్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కనీస జాగ్రత్తలు పాటిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండొచ్చు అన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ నీళ్ల విరోచనాలు కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన వివరించారు. ప్రధానంగా పిల్లల విషయంలో ప్రత్యేకమైన వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. పిల్లలు ఎప్పటికప్పుడు తరచుగా చేతులను సబ్బుతో కడుకోవాలని, బహిరంగ మల విసర్జన చేయకూడదన్నారు. ఇళ్లలో ఉండే పెంపుడు జంతువుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెంపుడు జంతువులను పిల్లలు తాకినప్పుడు వెంటనే చేతులు శుభ్రం చేయాలన్నారు. పుట్టిన శిశువులకు ఆరు నెలల పాటు కచ్చితంగా తల్లిపాలు అందించాలని సూచించారు. పిల్లలకు పాలిచ్చే తల్లులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. వీరికి అవసరమైన ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఇంకు టాబ్లెట్లు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తల వద్ద అంగన్వాడి కేంద్రాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. 45 రోజులపాటు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్తల ద్వారా అతిసార వ్యాధి గురించి సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా పిల్లలకు వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే వారికి తక్షణమే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు జింక్ టాబ్లెట్లు సిబ్బంది అందచేస్తారని తెలిపారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా మెదడువాపు తదితర వ్యాధులపై ఆయన తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని దోమలు పుట్టకుండా కొట్టకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత సీసాలు, పనికిరాని పాత గాబులు, పాడైపోయిన పాత కూలర్లు, వీటిని ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రస్తుత సీజన్లో టైఫాయిడ్ వ్యాధి సోకే అవకాశాలు ఉంటాయని ఈ వ్యాధి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి అనంతరం తాగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రు నాయక్, పిహెచ్ఎన్ శారద, సూపర్వైజర్ వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్స్, ఏఎన్ఎం కవిత, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా నిధుల విడుదల చేసినందుకు పాలాభిషేకం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలకేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతు పక్షపాతి అని రైతులకు 2 లక్షల రుణమాఫీ,మరియు సన్నపు వడ్లకు 500 బోనస్,అలాగే పెట్టుబడి సాయం రైతు భరోసా ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్,వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆది రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగరపు తిరుపతి,లక్ష్మణాచారి, సతీష్ రెడ్డి, మల్లయ్య,ప్రవీణ్, ఎండి మామ్,లక్ష్మణ్,వెంకటేష్,కిషన్ రెడ్డి,వీరబత్తిని ప్రతాప్,కనకట్ల జలంధర్,మల్లేశం, వంశీ,వెంకన్న, నరేష్,బివి రమణ,రవి,మహిపాల్ రావు,మురళి, శంషుద్దీన్,బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా

**విద్యుత్ స్తంభాల కింద మొక్కలు నాటవద్దు**
**విద్యుత్ పరికరాల నిల్వకోసం స్టోర్స్ కు స్థలం కేటాయింపు**
**అక్రమంగా విద్యుత్ వాడితే కఠిన చర్యలు**
**విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ శంకర్**

**అక్షరవిజేత,పాపన్నపేట**



జిల్లాలో వ్యవసాయరంగంతో పాటు వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తున్నామని మెదక్ జిల్లా ట్రాన్స్ కో ఎస్ఈ శంకర్ తెలిపారు.మండల కేంద్రమైన పాపన్నపేటలో మంగళవారం ఆయన మాట్లాడారు. రైతుల పంట సాగుకు నిరంతరం త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు పెంచడం అవసరమని, అంతమాత్రాన విద్యుత్ స్తంభాల కింద మొక్కలు నాటి ఎదిగిన తర్వాత తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు. ముందుచూపుతో వైర్లకు దూరంగా మొక్కలు నాటాలని సూచించారు. జిల్లాలో 125 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉన్నాయని, వీటితో పూర్తిస్థాయిలో విద్యుత్తు సరఫరా జరుగుతుందని వివరించారు. వినియోగదారులతోపాటు పరిశ్రమల నుండి నెలకు 97 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని వివరించారు. విద్యుత్ బిల్లులు సకాలంలో 90 శాతం వసూలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వినియోగదారులకు అందుబాటులో లైన్ మెన్ లు ఉండేందుకు వారికి సెల్ ఫోన్లు అందించామని, వారి నెంబర్లకు సమస్య ఉంటే వెంటనే సమాచారాన్ని అందజేయాలని తెలిపారు. నిత్యం విద్యుత్ వినియోగం 587 మెగావాట్ల సరఫరా చేస్తున్నామన్నారు. 50 కోట్లతో జిల్లాల్లో విద్యుత్ శాఖకు అభివృద్ధిపనులకు నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ నిధుల ద్వారా జిల్లాలో పూర్తిస్థాయిలో విద్యుత్ సమస్య లేకుండా పోతుందని అన్నారు. విద్యుత్ పరికరాలు నిల్వ కోసం 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని వాటితో విడిభాగాలు రైతులకు నేరుగా అందజేయనున్నట్లు తెలిపారు. 2021-22 . నుండి 2023-2024 లో 13.440 వ్యవసాయ బావులు కు 77.88 కోట్లతో 11.127 విద్యుత్ కనెక్షన్లు అందించడం జరిగిందని పేర్కొన్నారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని ఎస్ఈ శంకర్ విజ్ఞప్తి చేశారు.

# ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డికి ఘనంగా గ్రామస్తులుసన్మానం!!



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట్ మండల కేంద్రంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మొన్న జరిగిన ఆపరేషన్ సింధూరులో పాల్గొని బుధవారం సొంత గ్రామమైన పెద్ద గొట్టిముక్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ లో వారికి ఘనంగా స్వాగతం చెప్పి శాలువతో సన్మానించడం జరిగింది . అనంతరం ఆపరేషన్ సింధూర్ లో చనిపోయిన అమర జవాన్లకు ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**అక్షర విజేత ఖమ్మం:**

ఖమ్మం కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు , బొమ్మ ఉదయ్ ఆధ్వర్యంలో ,తెలంగాణ రాష్ట్రం లో రైతులకు పెట్టుబడి సాయం అందచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయశాఖ తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియచేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కార్యకర్తలు , రైతులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు , తల్లాడ రమేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి ,అష్రీఫ్ ,లతీఫ్ నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , ఆటో యూనియన్ జిల్లా నాయకులు పాల్వంచ కృష్ణ , వెన్న పండు , కాంపటి వెంకన్న, బాలిని శ్రీను సాధే శంకర్, కుక్కల మహేష్ , ఐ ఎన్ పి యు సి ఉపాధ్యక్షులు ఫజల్, కోటేష్ నాయక్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు స్వరూప రాణి , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు అభివృద్ధి పనుల్ని పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ పెద్ద చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సందర్శించారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమీక్షించారు. చెరువును మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా పరిశీలించిన ఎమ్మెల్యే , అక్కడి సమస్యలను నేరుగా గుర్తించారు. బతుకమ్మ ఘాట్, వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్స్, వాలీబాల్ కోర్ట్, క్రికెట్ గ్రౌండ్, చెరువు అందచందాల కోసం చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. చెరువుకు ఆనుకొని ఉన్న వైకుంఠధామాల పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డీ.ఈ. వెంకన్న, ఏఈ తదితర అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, రాజ్ కుమార్, రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మదారి రమేష్, సిద్దల అంజయ్య, పల్లె జంగయ్య, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో రూ. 43 కోట్ల రైతు భరోసా నిధులు జమ..

**76,974 మంది జిల్లా రైతులకు లబ్ధి...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జిల్లాలోని అన్నదాతలకు రైతు భరోసా కింద రెండు రోజుల్లో రూ. 43 కోట్లకు పైగా డబ్బులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ సాగు కోసం రైతులకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రోజు వరకు జిల్లాలోని 13 మండలాల పరిధిలోని 76,974 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ. 43,22,42,859 డబ్బులు జమ అయ్యాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**డీఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్**

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**



మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్య సిబ్బందితో డిఎంహెచ్వో డాక్టర్ ప్రమోద్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సర్వేలో జ్వర పీడితులను గుర్తించి రక్త పరీక్షలు మందులు అందజేయాలని సూచించారు.ఆరోగ్య ఉప కేంద్రాల వారిగా పలు రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో వెద సిబ్బంది మెరుగైన సేవలు అందించడంతోపాటు రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సమీయోద్దిన్, డా.ఆకుల శ్రీనివాస్,డిపిఓ రవీందర్ వైద్యాధికారులు మౌనిక,సహాయం మలేరియా అధికారి అయిల సత్యనారాయణ,హెచ్ ఈ భూమేశ్వర్,హెచ్ఈఓ లు రమేష్,శ్రీదర్,సూపర్వైజర్లు శ్రీనివాస్,మురళీ,శ్యామ్, సీనియర్ సహాయకులు సాదిక్ తదితరులున్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ

**ఇప్పటి దాకా మొత్తం 150 మందికి చెక్కులు అందజేశాం...**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు మంగళవారం నష్ట పరిహారం చెక్కులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడలో ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఘనంగా అక్షర అభ్యాసం

**అక్షర విజేత గరిడేపల్లి**

విద్యార్థులకు తొలిమెట్టు అంగన్వాడీ అని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరిని అంగన్వాడీ పాఠశాల కు పంపించాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. మంగళవారం గరిడేపల్లి మండలంలోని గానుబండ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పిల్లల ఎదుగుదలకు తొలి మెట్టని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చదువుతూ పాటు, ఆట పాటలు, మరియు వారి ఆరోగ్యానికి కావలసిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ,పౌష్టికాహారాన్ని అందిస్తూ, పిల్లలలో పౌష్టికాహార లోపం లేకుండా చూస్తున్నామని దీనిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పోకల వెంకమ్మ, అమరవారపు సత్యవతి, జంగం అనిత, ఆయాలు గోవిందమ్మ, నాగమణి, తో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జూన్ నుండి దోమల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి**
**మామిళ్ళగూడెం యుపిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీచేసిన డిఎంహెచ్వో**





**అక్షర విజేత ఖమ్మం:**

వర్షాకాలం నేపథ్యంలో జూన్ నెల నుండి దోమల వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. మంగళవారం మామిళ్ళగూడెంలోని యుపిహెచ్సి ని ఆమె ఆకస్మికంగా తనిఖీచేశారు. సిబ్బంది హాజరు పట్టికను, ఆరోగ్య కార్యక్రమాలను అమలుచేసే రికార్డులను, ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది డ్యూటీ చార్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సేవలన్నింటినీ విస్తృత పరిశీలన చేశారు. అనంతరం యుపిహెచ్సి కి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి అందుబాటులో ఉన్న వైద్యసేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో డాక్టర్ బి కళావతి బాయి మాట్లాడుతూ.. చిన్నారుల్లో డయేరియా నివారణకు జూన్ 16 నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జూన్ నుండి నవంబర్ వరకు మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్‌గునియా వంటి దోమల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి మంగళ, శుక్రవారాలలో నిర్వహించాలని, ఫాగింగ్, లార్వా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాల వంటి సమస్యలు వస్తే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆశలు, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లను పారా మెడికల్ సిబ్బంది విధులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుపిహెచ్సి వైద్య అధికారి డాక్టర్ కృష్ణ చైతన్య, యుపిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తూ, ఎలాంటి అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు ఏవి.?

**విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా అమలు చేయాలి.**
**పేద విద్యార్థులకి 25 శాతం ప్రైవేట్ పాఠశాలలో కల్పించాలి.**
**ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్**
**అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశి ఏర్పుల తరంగ్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

విద్యను వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఇబ్రహీంపట్నం ఎంఈఓ అధికారికి వినతిపత్రం ఎస్ఎఫ్ఐ నాయకులు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశి ఏర్పుల తరంగ్ మాట్లాడుతూ విద్య అనేది సమాజ ఆధారస్తంభం, మానవ జీవనంలో పురోగతికి మూలం. అయితే నీటిమీద నడిచే నీటి బుడగలా, కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, దాని పవిత్రతను కాలుష్యం చేస్తున్నాయి. నేడు అనేక పాఠశాలలు, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలలో విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయి. ఇటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం. విద్యా వ్యాపారీకరణ యొక్క లక్షణాలుఅధిక ఫీజులు, చాలా ప్రైవేట్ పాఠశాలలలో అనవసరమైన ఫీజుల పేరుతో తల్లిదండ్రులను భారం మోపుతున్నాయి. ట్యూషన్ ఫీజు, రవాణా ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, స్పోర్ట్స్, ఈవెంట్‌లు లాంటి పేర్లతో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, రాకేష్, రామ్ చరణ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

**రైతు భరోసాతో రైతులకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన నిజామాబాద్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. వానాకాలం – 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 2,98,472 మంది రైతులకు రూ. 326.03 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించిన మొదటి రోజైన ఈ నెల 16న రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు జమ చేసిందని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి వివరించారు. మొదటి రెండు రోజులలోనే మొత్తంగా జిల్లాలో 2,12,172 మంది రైతుల ఖాతాలలో రూ. 160.72 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం


printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# సాఫీగా జరుగుతున్న 3నెలల రేషన్ బియ్యం పంపిణీ



-జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్
-3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్
-జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ
-ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ.

**అక్షర విజేత ఖమ్మం:-**

జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

# మేకల మృతితో నిరుపేద కుటుంబం కన్నీరు

ప్రభుత్వం,అధికారులు ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన
ప్రభుత్వం పశు వైద్యాధికారిని నియమించాలని గ్రామస్తుల డిమాండ్



**అక్షర విజేత గజ్వేల్**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో సోమవారం సాయంత్రం 13 మేకలు మృత్యువాత పడ్డాయి.పాములపర్తి గ్రామానికి చెందిన చిన్నబోయిని రవి తండ్రి రాములు నిరుపేద కుటుంబం మేకలను కాస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఒకేసారి రెండు లక్షల రూపాయల విలువ గల మేకలు అన్ని మృత్యువాత పాడడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరూ అవుతున్నారు.మృత్యువాతపడ్డ మేకలలో 10 మేకలు చిన్నబోయిని రవి,3 మేకలు ఒగ్గు కొండయ్యవిగా గుర్తించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ జీవాలపైన ఆధారపడి జీవించే తమను ప్రభుత్వం,అధికారులు ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.సరైన సమయానికి పశువైద్యాధికారి లేకపోవడంతో మేకలు మృతి చెందాయని,ఇప్పటికైనా ప్రభుత్వం పశు వైద్యాధికారిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం వెంటనే పశువైద్యాధికారిని నియమించాలి**

బిజెపి మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్

పాములపర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేకలు మృత్యువాత పడడం బాధాకరమని,జీవాల పైన ఆధారపడి జీవించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి మండల ఉపాధ్యక్షుడు తాడూరి మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.పాములపర్తి గ్రామంలో గత రెండు నెలలుగా పశువైద్యాధికారి లేకపోవడంతో పశువులు మృత్యువాత పడటం జరుగుతుందని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మర్కుక్ మండలంలో అతిపెద్ద ఊరైన పాములపర్తి గ్రామానికి పర్మనెంట్ పశువైద్యాధికారిని నియమించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన

జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బాల్రెడ్డి
రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్



**అక్షర విజేత రాజేంద్రనగర్**

భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమంలో భాగంగా ఉప్పర్ పల్లి గవర్నమెంట్ స్కూల్ ,పోచమ్మ దేవాలయం బిజెపి పార్టీ కార్యాలయం దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బొక్క బాల్రెడ్డి ,సత్యనారాయణ ముదిరాజ్, సోల్కర్ రెడ్డి,వనిత రెడ్డి,కీర్తి శ్రీను,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి,శ్రీనివాస్ రెడ్డి,సురేందర్, అశోక్ రెడ్డి,మోహన్ రెడ్డి,పద్మావతి, స్వప్నరెడ్డి, యాదయ్య,విజయ యాదవ్ తుంగ ఇంద్ర రెడ్డి ,రాజశేఖరెడ్డి,పవన్ ,లడ్డూ,కర్ణాకర్ గౌడ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాద హెచ్చరిక సూచికల ఏర్పాటు

మేడిగడ్డ బ్యారేజ్ పెద్దంపేట వాగు వద్ద ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు.
గోదావరిలో ఆరుగురు యువకుల మరణంతో అప్రమత్తం.



**అక్షర విజేత ,మహాదేవపూర్:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలోని మెడిగడ్డ బ్యారేజ్ వద్ద మొన్న జరిగిన ప్రమాదం . ఎంతోమంది గుండెల్ని కలిసి వేసింది. మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా రాబోయే రోజులు వర్షాకాలం ఉన్నందున వర్షాల ప్రభావంతో వరదలు ఎక్కువ ఉంటాయి కావున ప్రయాణికులు సందర్శకులు మరియు సెల్ఫీలు వీడియోలు తీసుకునేవారు. మరియు స్నానాధి కార్యక్రమాలు చేసుకునేవారు. లోతు ప్రదేశం వరకు వెళ్లకుండా స్నానాది కార్యక్రమాలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహ ప్రాంతాల్లో జాగ్రత్తగా ఉండాలని అంబటిపల్లి గ్రామపంచాయతీ ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా మేడిగడ్డ బ్యారేజీ వర్షాల ప్రభావంతో అధిక వరద ప్రవాహం ప్రవహిస్తుంది. దాంతో పెద్దంపేట వాగు కూడా వరద పెరిగి రాకపోకలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున ఆ ప్రాంతంలో కూడా సందర్శకులు ప్రయాణికులు సెల్ఫీలు వీడియోలు తీసుకునేవారు ఆ వరద ప్రవాహపు ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంబటిపల్లి గ్రామపంచాయతీ ప్రమాద హెచ్చరిక తెలియజేస్తూ ఫ్లెక్సీలను పెట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ మరియు కరోబార్ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# సఖి సెంటర్‌ని సందర్శించిన పోలీస్ కమిషనర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాదు పట్టణంలోని సఖి సెంటర్ ను కమీషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య మంగళవారం సందర్శించి సఖి కేంద్రంలో షెల్టర్ లో ఆశ్రయం పొందుతున్న భాధిత మహిళలతో మాట్లాడారు. గృహహింస, చీటింగ్ కేసు బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని 181 కాల్స్ డ్యాష్ బోర్డ్, మిషన్ శక్తి ని పరిశీలించారు. పలు కేసులకు సంబందించిన రిజిష్టర్ చెక్ చేయడం జరిగింది. సఖి సెంటర్ కేసుల ఫాలో అప్ విధానం అండ్ సఖి నిర్వహణ బాగుందని, భాధిత మహిళలకు అన్ని రకాల సేవలని సకాలంలో అందిస్తున్నారని సిబ్బంది అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే సఖి సెంటర్, భరోసా , అన్ని ఒకే దగ్గర ఉంటే బాగుంటాయని సర్ చెప్పడం జరిగింది. ఇ కార్యక్రమంలో రసూల్ బీ డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్, సుదం లక్ష్మి, సిద్దయ్య స్నేహ సొసైటీ, సఖి సెక్రటరీ, భానుప్రియ సఖి సెంటర్ , చైతన్య, డిసిపి ఒ, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

# ఫార్మా రైతులకు రైతుభరోసా కల్పించండి.

యాచారం తహసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేత.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -**

ఫార్మా రైతులకు రైతు భరోసా కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని తాడిపత్రి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ అయ్యప్పకు రైతులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మాసిటీ నోటిఫికేషన్ కాంగ్రెస్ ప్రభుత్వ రద్దు చేసినట్లుగా అసెంబ్లీ సాక్షిగా ప్రకటించింది. ఫార్మా భూముల రైతులకు అన్ని హక్కులు కల్పించవలసిందిగా హైకోర్టు తీర్పునివ్వగా ఫార్మాసిటీలో ఉన్న భూములకు ప్రభుత్వం ఎటువంటి పరిహారం చెల్లించలేదని రైతుల వద్ద బలవంతపు భూసేకరణ చేయదని తీర్పు వచ్చింది, గత ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వడం జరిగింది. కావున తక్షణమే రైతులందరికీ రైతు భరోసా కల్పించవలసిందిగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ముద్దు విదేశీ వద్దు

ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వినియోగించుకోవాలి
ఏ సి ఆర్ బృంగి జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం శివప్రసాద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**



ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువులనే వినియోగించుకోవాలని ఏసిఆర్ బృంగి జూనియర్ కళాశాల డైరెక్టర్ ఎం శివ ప్రసాద్ అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ఏసిఆర్ బృంగి కాలేజ్ లో స్వదేశీ వస్తువుల వినియోగం, ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కల్పించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎం శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు మన నిత్యజీవితంలో స్వదేశీ వస్తువులను ఉపయోగించాలనీ, చిరు వ్యాపారుల దగ్గర కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.స్వదేశీ జాగరణ్ మంచ్ జిల్లా సంయోజక్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు స్వదేశీ పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు చేయాలనీ అన్నారు.మన దేశ సంపదను కొల్లగొడుతున్న అమెజాన్, ఫ్లిప్కార్ట్, బ్లింక్ కిట్ లను చైనా, టర్కీ వస్తువులను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంతోష్,సౌమ్య,కార్తీక్, శ్రీశైలం,శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ యూనియన్ సంస్థకు మరో 3 శిక్షణా కేంద్రాల ఏర్పాటు : మానాల మోహన్ రెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



రాష్ట్రంలో కోపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో తాను ముఖ్యమంత్రికి మరో మూడు శిక్షణా కేంద్రాల ఏర్పాటుచేయాలన్న విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం హర్షణీయమని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కోపరేటివ్ యూనియన్ సంస్థకు హైదరాబాద్ వరంగల్ లో రెండు శిక్షణ కేంద్రాలు ఉండగా మరో మూడు శిక్షణా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా తాను నియమించబడిన తర్వాత కోపరేటివ్ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఆలోచనతో తాను రాష్ట్ర ప్రభుత్వానికి శిక్షణ కేంద్రాలు ఎక్కువ చేయాలని విన్నవించడంతో అందుకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే నిజామాబాద్, మహబూబ్నగర్ ,ఖమ్మం మూడు ప్రాంతాలలో నూతన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం జరిగిందని మానాల హర్షం వ్యక్తం చేశారు. ఈ మూడు శిక్షణ కేంద్రాలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, రాష్ట్ర కోపరేటివ్ సెక్రటరీ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మోహన్ రెడ్డి తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుతో నిజామాబాద్ లో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు. శిక్షణ తరగతులు నిజామాబాద్ లోనే ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

# నందిపేట్ లో ఉచిత ఆరోగ్య శిబిరం

**అక్షర విజేత: నందిపేట్ :**



నందిపేట్ మండలం హనుమాన్ కాలని కనకదుర్గ మండపంలో శ్రీ దత్త మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దీనిలో బాగంగా హాస్పిటల్ నుండి డాక్టర్ లక్ష్మి రెడ్డి ఎం.డి ఈ ఆరోగ్య శిబిరానికి విచ్చేసి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అలాగే ఈ ఉచిత హెల్త్ క్యాంప్ లో బాగంగా గ్రామంలోని వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున వచ్చి చూయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో హాస్పిటల్ ఇంచార్జి శైలేదర్.అలాగే హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డుల బహుకరణ

**అక్షర, విజేత నిజామాబాద్ ప్రతినిధి :**




తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలలకు జరిగిన అన్యాయాలపై మాల జాతి అభివృద్ధి విషయమై చర్చించడానికి రాష్ట్ర నాయకులు హైదరాబాద్ లోని అబిడ్స్ సూర్య లోక్ కాంప్లెక్స్ లొ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామచందర్, సక్కి గంగాధర్, మందాల భాస్కర్, బీర రాజేశ్వర్, రావుల అంజన్న రావులు (ఓయు) హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోపు మోహన్, ధోడ చంద్రకాంత్ , మద్రి కిరణ్ కుమార్ , పెద్దోళ్ల పోశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తించి దళిత రత్న అవార్డులు బహుకరించినారు.

# టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన వినయ్ రెడ్డి

**అక్షర విజేత: ఆర్మూర్ :**



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి పలు విషయాలపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, శ్రీను తదితరులున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com







# విడుదలకు ముందే.. సస్పెన్స్!

## రిలీజ్ డైలమా

- మెగా అభిమానుల వెయిటింగ్
- పవర్ స్టార్ సినిమా కోసం ఆశగా ఎదురుచూపు
- విశ్వంభర, హరిహరవీరమల్లు రిలీజ్ ఎప్పుడో
- పలుమార్లు డేట్స్ మార్చిన నిర్మాతలు



రిలీజ్ డేట్ విషయంలో మెగాస్టార్, పవర్‌స్టార్ సినిమాలు అటు అభిమానుల్ని, ఇటు ఆడియెన్స్ సహనానికి పరీక్ష పెడుతున్నాయి. చిరంజీవి 'విశ్వంభర', పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' సినిమాలు రిలీజ్ డేట్స్ మార్చుకుంటున్నాయిగానీ.. థియేటర్స్‌లోకి మాత్రం రావడం లేదు. ఈ రెండు సినిమాల్లో పవన్‌కల్యాణ్ పీరియాడికల్ మూవీ హరిహర వీరమల్లు సినిమా ఏకంగా ఆరుసార్లు రిలీజ్ డేట్స్ మార్చుకుని.. సినిమా పోస్ట్‌పోన్ విషయంలో రికార్డ్ కూడా క్రియేట్ చేసింది. ఈనెల 12న థియేటర్స్‌లోకి రావాల్సిన పవన్ సినిమా ఫైనల్‌గా హ్యాండ్ ఇచ్చింది. మాట వినాలి అంటూ సినిమాపై అంచనాల్ని పెంచిన పవన్ కల్యాణ్.. రిలీజ్ విషయంలో మాత్రం మాట తప్పుతూ వస్తున్నారు. ఒకసారి కాదు రెండు సార్లు కాదు.. ఏకంగా ఆరుసార్లు రిలీజ్ డేట్స్ మార్చుకుంది ఈ పీరియాడికల్ హిస్టారికల్ మూవీ. సినిమా పూర్తవడానికే కాదు.. పూర్తయిన సినిమా థియేటర్స్‌లోకి రావడానికి కూడా ఇన్ని సమస్యలా అని వర్రీ అవుతున్నారు పవన్ అభిమానులు. ఇటు త్వరలోనే వీరమల్లు కొత్త రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తామన్నా వీరమల్లు టీమ్.. ఇప్పుడు సైలెంట్ అయ్యారు. దీంతో ఈ రిలీజ్ డైలమా ఇంకెన్నాళ్లో అంటున్నారు ఆడియెన్స్.

### అదే దారిలో విశ్వంభర, వీరమల్లు..

మెగా అభిమానుల్ని రిలీజ్ డేట్ విషయంలో డిజపాయింట్ చేస్తూ వస్తోంది చిరంజీవి విశ్వంభర సినిమా. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో విజువల్ వండర్‌గా తెరకెక్కిన ఈ మూవీ.. నిజానికి లాస్ట్ ఇయర్ సంక్రాంతికే రిలీజ్ కావాల్సింది. కానీ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమా కోసం.. తన సినిమాని పోస్ట్‌పోన్ చేశారు మెగాస్టార్. సంక్రాంతి రేస్ నుంచి తప్పుకున్న విశ్వంభర.. సమ్మర్ బాక్సాఫీస్ బరిలో వస్తుందంటూ మే9 రిలీజ్ డేట్ ఇచ్చి.. ఫైనల్‌గా ఆ డేట్ నుంచి కూడా తప్పుకుంది. దీంతో జులై 24 ఇంద్ర రిలీజ్ డేట్‌న సినిమా ఉంటుందని వార్తలు వచ్చినా.. అవి రూమర్స్‌గానే మిగిలిపోయాయి. ఫైనల్లీ ఇటు కొత్త రిలీజ్ డేట్ అనౌన్స్ చేయకా.. అటు ప్రమోషనల్ కంటెంట్ ఇవ్వకా.. మెగా అభిమానులన్ని తెగ డిజపాయింట్ చేస్తున్నాయి విశ్వంభర, హరిహర వీరమల్లు సినిమాలు.




# గోవా బీచ్‌లో.. ఆడ చిరుత

## అందాలు ఆరబోస్తున్న నేహాశర్మ

నేహాశర్మ సోషల్ మీడియాలో రెచ్చిపోవడం మామూలుగా ఉండదు. ఆమె ఏ ఫొటో పెట్టినా క్షణాల్లోనే వైరల్ అయిపోతుంది. అంత ఘాటుగా అందాలను చూపించడం ఆమెకే సాధ్యం కాబోలు. రామ్ చరణ్ తో చేసిన చిరుత మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లిపోయింది. అక్కడే సినిమాలు చేసుకుంటోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాలను ఆరబోయడమే పనిగా పెట్టుకుంది. యంగ్ బ్యూటీ నేహా శర్మ సినిమా అవకాశాలు లేకపోయినా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి విషయాన్ని నెట్టింట షేర్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే తన లేటెస్ట్ ఫొటోలు అభిమానులతో పంచుకుంది. తాజాగా గోవాలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నట్టు తెలిపింది. బోల్డ్ పిక్స్ పోస్ట్ చేస్తూ రచ్చ చేసింది. అందాలను ఆరబోస్తూ మతులు పోగొడుతుంది. ఎదలు, థైస్ అందాలను చూపిస్తూ కవ్వించింది. దీంతో నెటిజన్లు ఫిదా అవుతున్నారు.

# జాన్వీ పంజా

## హీటెక్కిస్తున్న ఫొటో షూట్



అతిలోక సుందరి వారసురాలిగా బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన జాన్వీ కపూర్ స్టైల్ వేరు. ఈ భామ తన కోస్టార్స్ కంటే అన్నిటిలో అడ్వాన్స్‌డ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు స్టన్నింగ్ ఫ్యాషన్ సెన్స్, మేకోవర్ తో కట్టిపడేస్తుంది. స్టైల్ ఐకాన్ అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పుడు ఈ జెన్ జెడ్ బ్యూటీ మరోసారి తనదైన స్టైల్ ఎలివేషన్ తో మతులు చెడగొడుతోంది. జాన్వీ టాప్ లెస్ దుస్తుల్లో కనిపించి టాప్ లేపేసింది. ఈ కపూర్ బ్యూటీ తనలోని ఇన్నర్ సొగసును ఆవిష్కరించే లోదుస్తులను ధరించి అందరినీ హీటెక్కిస్తోంది.

# రాజాసాబ్ టీజర్ అదుర్స్

## మనసుదోచేస్తున్న డార్లింగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా వస్తున్న ది రాజాసాబ్ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ వింటేజ్ లుక్ లో కనిపిస్తున్నారు. అలాగే వీఎఫ్ ఎక్స్ వర్క్ కూడా బాగుంది. ఇందులో ప్రభాస్ డ్యూయెల్ లో రోల్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దెయ్యం సినిమాకు తగటు బీజీఎం, విజువల్స్ బాగానే ఉన్నాయి. దీంతో టీజర్ టాప్ ట్రెండింగ్ లో దూసుకుపోతున్నది.. ప్రభాస్ కు తాతగా సంజయ్ దత్ . ఈ సినిమా నుంచి పోస్టర్స్, గ్లింప్స్ రిలీజ్ చేయగా నేడు టీజర్ రిలీజ్ చేసారు. అయితే ప్రభాస్ తాత గెటప్ లో ఉన్న గ్లింప్స్, పోస్టర్స్ గతంలో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాస్ మొదటిసారి తాత గెటప్ వేస్తుండటంతో, ప్రభాస్ డ్యూయల్ రోల్ అని సినిమాపై అంచనాలు పెట్టుకున్నారు. కానీ నేడు రిలీజ్ చేసిన టీజర్ లో సంజయ్ దత్ తాత పాత్రలో కనపడ్డాడు. ప్రభాస్ ఒకటే గెటప్ లో కనపడ్డాడు. దీంతో అదేంటి ప్రభాస్ తాత అన్నారుగా, ఇప్పుడు సంజయ్ దత్ తాత పాత్రలో కనిపిస్తున్నాడేంటి అని ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్.

### రెండో పార్ట్ ఉండదు ..

ఈ సినిమాకు పార్ట్2 కూడా ఉంటుందనే ప్రచారం ఎప్పటి నుంచో జరుగుతోంది. తాజాగా దానిపై డైరెక్టర్ మారుతి క్లారిటీ ఇచ్చారు. పార్ట్2 కోసం బలవంతంగా కథను సాగదీసి రుద్దే వ్యక్తిని కాదు. అలాంటిదేమీ లేదు. ఎవరూ కంగారు పడొద్దు. మేం సినిమాను మంచి క్వాలిటీతో తీశాం. దాన్ని చెడగొట్టే ప్రయత్నం చేయను. ప్రభాస్ ఫ్యాన్స్ పెట్టుకున్న నమ్మకాన్ని ఈ సినిమా నిలబెట్టుకుంటుంది. మేం రోజుకు 12 గంటలు పనిచేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. మూవీ ఔట్ పుట్ అద్భుతంగా వచ్చింది' అంటూ తెలిపాడు మారుతి.

